నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com ఎడిటర్:బైస దేవదాస్: సెల్:9000065433 email : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 8-9-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 సంపుటి :30 సంచిక: 30 పేజీలు:6 వెల: రూ.1/-

ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మేఘాలయ సీఎం సంగ్మా భేటీ

హైదరాబాద్, సెప్టెంబర్ 7: ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మేఘాలయ సీఎం కాన్రాడ్ కె సంగ్మా మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రగతి భవన్ చేరుకున్న సీఎం సంగ్మాను ముఖ్యమంత్రి కేసీఆర్ సాదరంగా ఆహ్వానించారు. అనంతరం తేనీటి విందు ఆతిథ్యం ఇచ్చారు. కాసేపు ఇరువురు సీఎంలు ఇష్టాగోష్ఠి నిర్వహించారు.సీఎం సంగ్మాను శాలువాతో సీఎం కేసీఆర్ సత్కరించి, మెమెంటో బహూకరించారు. అనంతరం తిరుగు ప్రయాణమైన మేఘాలయ సీఎంకు కేసీఆర్ వీడ్కోలు పలికారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, మధుసూదనాచారి, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి, బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కె వంశీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఆస్ట్రేలియాలో డిప్యూటీ మేయర్ గెలిచిన తెలంగాణ ఆడబిడ్డ..అభినందించిన మహేష్ బిగాల

హైదరాబాద్, సెప్టెంబర్ 7: ఆస్ట్రేలియాలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో డిప్యూటీ మేయర్‌గా గెలిచిన తెలంగాణ బిడ్డ సంధ్యా రెడ్డి (శాండీ రెడ్డి)ని ఎన్నారై కోఆర్డినేటర్ మహేష్ బిగాల అభినందించారు. ఇది తెలంగాణ బిడ్డకు దక్కిన గౌరవం అని ప్రశంసించారు. సెప్టెంబర్ 5న జరిగిన సాధారణ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్ కరెన్ పెన్సబెన్ మేయర్‌గా ఎన్నికయ్యారని, కౌన్సిలర్‌గా గెలిచిన తెలంగాణ బిడ్డ సంధ్యా రెడ్డి (శాండీ రెడ్డి) డిప్యూటీ మేయర్‌గా ఎన్నికయ్యారని స్ట్రాత్‌ఫీల్డ్ కౌన్సిల్ ప్రకటించారు.

ఉత్కంఠ భరితంగా జరిగిన పోరులో శాండీ కౌన్సిలర్‌గా గెలుపొంది డిప్యూటీ మేయర్‌గా ఎన్నికవడం సంతోషంగా ఉందన్నారు. కాగా, సంధ్యా రెడ్డి (శాండీ రెడ్డి)కి 2020 సంవత్సరానికి స్ట్రాత్‌ఫీల్డ్ సిటిజన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు లభించింది. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తున్న సంధ్యారెడ్డి రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాక్షించారు.

దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- కాంగ్రెస్ కార్పోరేటర్ భర్తప్రోద్బలంతోనేదాడి
- విలేకరులసమావేశంలో బాధితులుపేరసాని సత్యనారాయణ ఆయనకుటుంబసభ్యులు

ఖమ్మం, సెప్టెంబర్ 7: (నేటినిజం ప్రతినిధి): కారులో వచ్చి కిడ్నాప్ చేసి గదిలో బంధించి, దాడిచేసి బలవంతంగా భూమిని అమ్మినట్టు బాండ్ పేపర్లపై సంతకాలు చేయించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పేరసాని సత్యనారా యణ ఆరోపించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో పేరసాని సత్యనారాయణ, ఆయన కుటుంబ సభ్యులు పాల్గొని మాట్లాడుతూ...ఖమ్మం నగరం కవిరాజునగర్ లోని నివాసముంటున్నామని, వ్యాపారం నిమిత్తం 2016లో అదే కవిరాజ్ నగర్ కు చెందిన కర్నాటి సీతారాముల వద్ద రూ.8.5 లక్షలను రూ.3వడ్డీ చొప్పున అప్పుగా తీసుకున్నామని, దానికి సంబంధించి, మా భూమికి చెందిన ఒరిజినల్ పాస్ బుక్, రెండు ఖాళీ చెక్కులు, ఒక ప్రాంసరి నోటు సంతకాలు చేసి తీసుకున్నారని ఆరోపించారు. కామేపల్లిలోని సర్వే నెంబర్ 244/4లో గల ఎ?? 2.27కుంటల భూమికి వచ్చే కౌలుతో పాటు, వడ్డీ డబ్బులు కూడా కడుతున్నామని తెలిపారు. అయినా ఇంకా రావాలని వేధిస్తున్నారని వాపోయారు. ఈ నెల సెప్టెంబర్ 5న కాంగ్రెస్ కార్పోరేటర్ భర్త మిక్కిలినేని నరేంద్ర, కర్నాటి సీతారాములు అనుచరులు సర్దార్, సురేష్ కత్తులతో వచ్చి బెదిరించారని ఆరోపించారు. మరలా సెప్టెంబర్ 6న సాయంత్రం 4గంటలకు మిక్కిలినేని నరేంద్ర అనుచరులు కర్ణాటి సీతారాములు, సర్దార్ సురేష్ లు వచ్చి నన్ను, నా కొడుకు కిషోర్ ను కొట్టి బలవంతంగా కారులో ఎక్కించుకొని మిక్కిలినేని నరేంద్ర అపార్ట్మెంట్ కు తీసుకువెళ్లి సెల్లార్ రూమ్ లో బంధించి రాత్రి వరకు ఉంచి, మా భూమిని కల్తీ బుచ్చయ్య అనే ఎస్టి అతనికి, ఆయన లేకుండానే 100రూపాయల బాండ్ పేపర్ పై రూ. 40లక్షలకు అమ్మినట్లు బలవంతంగా దాడి చేసి సంతకాలు చేయించుకున్నారని ఆరోపించారు. సుమారు కోటి రూపాయల విలువచేసే భూమిని అక్రమంగా ఆక్రమించుకునేందుకు చేస్తున్న కుట్రపై జిల్లా అధికారులు స్పందించి విచారణ చేసి న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో భార్య నాగమణి, కొడుకు కిషోర్, కూతురు ప్రియాంక పాల్గొన్నారు.

కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఇద్దరు చిన్నారులు మృతి

నిజామాబాద్, సెప్టెంబర్ 7: కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఇద్దరు పసిపిల్లల ప్రాణాలు కలిశాయి. ఈ విషాదకర ఘటన నిజామాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. భవన నిర్మాణానికి తీసిన గుంతలు ఇద్దరూ పసిపిల్లల ప్రాణాంతకంగా మారాయి. మరిన్ని వివరాలలోకి వెళ్తే?.నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం ఇత్వార్ పేట్ గ్రామంలో ప్రమాదవశాత్తు గుంతలో పడి చరణ్ (5) నాసిక్ (7) అనే ఇద్దరు పసిపిల్లల ప్రాణాలు పోయాయి.

ఇత్వార్ పేట్ లో గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ భవన నిర్మాణం కోసం ఇటీవల పనులు ప్రారంభించారు. పనుల నిర్మాణంలో కొనసాగిన కాంట్రాక్టర్ కారణంగా తవ్విన గుంతలను కాంట్రాక్టర్ పూడ్చివేయక నిర్లక్ష్యంగా వ్యవహరించాలని మృతుల బంధువులు ఆరోపిస్తున్నారు. ప్రమాదవశాత్తు ఆడుకుంటూ ఈ గుంతలో పడి ఇద్దరు చిన్నారుల ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. దీంతో గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. బాల్కొండ ఎస్సై గోపి సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు..

నేటి కందం- నేటికి అందం

కం॥ మూరెడు కొలమను నంబున
మారకతి తిలువటల నాబుపగ పనుజుట సభమన్
తొరుగ ఇరుసంగ వలయు
భారుకిలా నత్త బాస్టి టాడివసంబున్ !!

(సెప్టెంబర్ 8 ప్రపంచ అక్షరాస్యతాదినం..)
Sep 8 World Literacy Day...)

-రాధశ్రీ
సెల్:9494481210

15న మరో 9 మెడికల్ కాలేజీలను ప్రారంభించనున్న సీఎం కేసీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 7: ఈనెల 15న సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభించే 9 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో తరగతులు ప్రారంభం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్ రావు అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది ప్రారంభం అవుతున్న కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, జయశంకర్ భూపాలపల్లి, కుమ్రం భీం ఆసిఫాబాద్, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, జనగాం మెడికల్ కాలేజీల్లో చేరే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు ఉండేలా చూడాల న్నారు.

ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ కార్యాలయంలో గురువారం వైద్యారోగ్యశాఖ అధికారులతో మంత్రి హరీష్ రావు సమీక్ష నిర్వహించారు. సమీక్షలో ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ చైర్మన్ సుధాకర్ రావు, హెల్త్ సెక్రెటరీ రిజ్వి, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ రమేష్ రెడ్డి, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ జి శ్రీనివాసరావు, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్, కాళోజీ వర్సిటీ వీసీ కరుణాకర్ రెడ్డి, నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించడంతోపాటు తెలంగాణ విద్యార్థులకు వైద్య విద్యను చేరువ చేసేందుకు సీఎం కేసీఆర్ జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గతేడాది ఒకే వేదిక నుంచి సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఎనిమిది మెడికల్ కాలేజీల్లో తరగతులు ప్రారంభించినట్లుగా, ఈ ఈనెల 15న మరో 9 మెడికల్ కాలేజీల్లో తరగతులు ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ అందుబాటులో ఉండి, అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. శుక్రవారం మరోసారి సమావేశమై ఏర్పాట్లు పర్యవేక్షించాలని కాళోజీ వర్సిటీ వీసీ, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ని మంత్రి ఆదేశించారు. అన్ని మెడికల్ కళాశాలల ప్రిన్సిపాల్‌లు సమావేశం ఏర్పాటు చేసుకొని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని చెప్పారు

తెలంగాణ ఏర్పాటుకు ముందు రాష్ట్రంలో కేవలం 5 మెడికల్ కాలేజీలు ఉంటే, అందులో మూడు ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు ముందే ఉన్నాయన్నారు. తాజాగా ప్రారంభించే 9 మెడికల్ కాలేజీలు కలుపుకొని ప్రభుత్వ మెడికల్ కాలేజీల సంఖ్య 26 కు చేరుతుందని చెప్పారు. కొత్తగా 900 మెడికల్ సీట్లు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. 2014లో 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ద్వారా 850 ఎంబీబీఎస్ సీట్లు మాత్రమే అందుబాటులో ఉంటే, ప్రస్తుతం 3915 సీట్లు ఉన్నాయన్నారు.

ఖండాంతరాలు దాటనున్న పుట్టపాక చేనేత కళాకారుల ఖ్యాతి

- ఫ్రాన్స్ ప్రథమ పౌరురాలు బ్రిగిట్టే మెక్రాన్‌కు దుబీయన్ చీరను బహూకరించిన ప్రధాని మోదీ
- 100 ఏండ్లుగా తేలియా రుమాలు తయారు చేస్తున్న కళాకారులు
- రెండు పద్మశ్రీలతోపాటు పలు జాతీయ అవార్డులు

పుట్టపాక సెప్టెంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);పుట్టపాక తేలియా రుమాలును ఇక ప్రపంచం మొత్తం ఘనంగా కీర్తించనున్నది. ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు ఢిల్లీలోని గురుగ్రామ్‌లో జరిగే జీ-20 సమావేశాల్లో భారతీయ హస్తకళల ప్రదర్శనలో భాగంగా పుట్టపాక చేనేత కళాకారులు తయారు చేసిన తేలియా రుమాలును ప్రదర్శించనుండడంతో పుట్టపాక చేనేత కళాకారుల ఖ్యాతి ఖండాంతరాలు దాటనున్నది. ఇటీవల భారత ప్రధాని మోదీ ఫ్రాన్స్ దేశ పర్యటనలో భాగంగా ఆ దేశ అధ్యక్షుడి భార్య బ్రిగిట్టే మెక్రాన్‌కు పుట్టపాక చేనేత కళాకారుల తయారు చేసిన దుబీయన్ చీరెను బహూకరించడంతో పుట్టపాక ఖ్యాతి ఖండాంతరాలకు చేరింది. పుట్టపాక చేనేత కళాకారులు తయరు చేసిన తేలియా రుమాలు, డబుల్ ఇక్కత్ చీరె, డబుల్ ఇక్కత్ డాబిబోన్ చీరె, డబుల్ ఇక్కత్ డాబిబోన్ దుబ్బటి తదితర వస్త్రాలను ఇప్పటికే ప్రపంచ దేశాలు ఆకర్షిస్తున్నాయి. పుట్టపాక చేనేత కళాకారుల నైపుణ్యానికి వారిని ఇప్పటికే రెండు పద్మశ్రీ అవార్డులతోపాటు పలు జాతీయ అవార్డులు వరించాయి.

శీతాకాలం వేడిగా, ఎండాకాలం చల్లగా ఉండే రుమాలు..

మండుటెండల్లో సైతం చల్లగా, శీతాకాలంలో వెచ్చగా ఉండే తేలియా రుమాలు తయారీ చాలా ప్రత్యేకమైనది. ఈ రుమాలులో వాడే రంగులన్నీ ప్రకృతి సిద్ధంగా లభించేవే. ఆముదపు పొట్టును కాల్చినప్పుడు వచ్చే బూడిదను, వృక్ష సంబంధ రంగులతోపాటు ఆముదం లేదా నువ్వుల నూనెను సూర్యరశ్మి ద్వారా వేడైన నీటిలో కలిపి నూలును అందుతో నానబెడుతారు. అలా నానబెట్టిన నూలును కనీసం 20రోజులపాటు రోజుకు రెండు పూటలా చేతులతో పిసుకుతారు. తరువాత నూలును పిండి ఆరబెడతారు. ఆరిన తరువాత మళ్లీ నీటిలో నానబెడతారు. ఇలా 20రోజులపాటు చేయడం ద్వారా దారాల్లోకి నూనె ఇంకి రంగులు చక్కగా అంటుకుంటాయి.

పటిక, కరక్కాయ, హీరాకాసు తో ఎరుపు, నీలం, పసుపు మొదలైన రంగులన్నీ చెట్ల నుంచి తయారు చేస్తారు. నూనెలు, సహజసిద్ధ రంగులు వాడడం మూలంగా తేలియా రుమాలుకు ఔషధ గుణాలు అందుతాయి కాబట్టే వేసవి తాపం తప్పించి చల్లదనాన్ని అందిస్తుంది. ఉష్ణోగ్రత అధికంగా ఉండే గల్ఫ్ ప్రాంతాల్లో ఉండేవారు ప్రత్యేకంగా తేలియా రుమాలును కొనుగోలు చేస్తుంటారు. ఈ రుమాలు డిజైన్లను బట్టి రూ.50 వేల నుంచి రూ.2 లక్షల వరకు ఖరీదు ఉంటుంది. పుట్టపాక తేలియా రుమాలు ఇక్కడి నుంచి ముంబాయి, జర్మనీ, జపాన్, సింగపూర్, అమెరికా, నెదర్లాండ్, గుజరాత్, చెన్నై, సోలాపూర్, కోల్‌కతా, అతరబ్ దేశాలకు ఎగుమతి అవుతుంటాయి.

దుబీయన్ వస్త్రం పుట్టపాక సొంతం..

దుబీయన్ వస్త్రం డిజైన్ పుట్టపాక చేనేత కళాకారుల సొంతం. ప్రపంచ వ్యాప్తంగా దుబీయన్ వస్త్రం డిజైన్ ఎక్కడ కూడా కనిపించదు. పుట్టపాక చేనేత కళాకారులు మాత్రమే ఈ వస్త్రం డిజైన్ చేస్తారు. ఈ వస్త్రం తయారీలో నిలువు ఇక్కత్ విధానం పాటిస్తారు. అలాగే డిజైన్ కూడా నిలువు ఇక్కత్‌లోనే రూపొందిస్తారు. ఈ వస్త్రం తయారీలో వాడే దారాలు పలుచగా ఉంటాయి. ఈ వస్త్రంతో ప్యాబ్రిక్ దుస్తులు తయారు చేస్తారు. ఇటీవల భారత ప్రధాని నరేంద్ర మోదీ ఫ్రాన్స్ పర్యటనలో భాగంగా ఆ దేశ అధ్యక్షుడి భార్య బ్రిగిట్టే మెక్రాన్‌కు దుబీయన్ చీరెను బహూకరించడంతో పుట్టపాక ఖ్యాతి ఖండాంతరాలకు చేరింది.

గర్వంగా ఉంది :చేనేత కళాకారుడు కొలను రవీందర్

నేను చిన్నతనం నుంచి చదువుకుంటూనే మా నాన్న దగ్గర డిజైన్లు, మగ్గం పని, తేలియా రుమాలు తయరు చేయడం నేర్చుకున్నా. అందరు రసాయన రంగులు వాడి తయారు చేస్తే మేము ప్రకృతి సిద్ధంగా లభించే రంగులను వాడి తేలియా రుమాలును తయారు చేస్తాం. పుట్టపాక చేనేత కళాకారులు తయారు చేసిన తేలియా రుమాలును జీ-20 ప్రదర్శనలో ఉంచడం గర్వంగా ఉంది.

మరో మూడు నాలుగు రోజులపాటు వర్షాలు.. పలు జిల్లాల్లో ఎల్లో అలెర్ట్ జారీ!

హైదరాబాద్, సెప్టెంబర్ 7: రాష్ట్రంలో మరో మూడునాలుగు రోజులపాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, సిద్దిపేట, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని పేర్కొంది. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని వాతావరణ విభాగం పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.శుక్రవారం నుంచి ఆదివారం వరకు పలు జిల్లాల్లో తేలికపాటి జల్లులు పడుతాయని, మరికొన్ని చోట్ల మోస్తరు వర్షాపాతం నమోదయ్యే ఛాన్స్ ఉందని వివరించింది. ఇదిలా ఉండగా.. ఇవాళ ఉదయం రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. భద్రాద్రికొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, వికారాబాద్‌తో భారీ వర్షాపాతం నమోదవగా.. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల, కరీంనగర్, హైదరాబాద్ జంట నగరాలతో పాటు పలు జిల్లాల్లో మోస్తరు వర్షాపాతం నమోదైందని టీఎస్‌డీపీఎస్ వివరించింది.

తూర్పు ఉక్రెయిన్‌పై రష్యా బాలిస్టిక్ క్షిపణులతో విరుచుకుపడ్డ రష్యా

- 17 మంది మృతి .. మరో 32 మందికి తీవ్రగాయాలు

న్యూ ఢిల్లీ సెప్టెంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తూర్పు ఉక్రెయిన్‌పై రష్యా బాలిస్టిక్ క్షిపణులతో విరుచుకుపడింది. కోస్టియాంటినవ్కా నగర మార్కెట్‌పై బుధవారం దాడులకు పాల్పడింది. ఈ ఘటనలో 17 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 32 మంది తీవ్రంగా గాయపడ్డారు. అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ బుధవారం కీవ్ నగరాన్ని సందర్శించారు. ఆ సమయంలోనే రష్యా ఈ దాడులకు పాల్పడింది. కాగా, ఈ దాడిని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఖండించారు. పౌర ప్రాంతాలపై ఉద్దేశపూర్వకంగానే రష్యా దాడి చేసి ప్రాణనష్టం కలిగించిందని ఆరోపించారు.మరోవైపు రష్యా దాడిలో అతలాకుతలమవుతున్న ఉక్రెయిన్‌కు అమెరికా బాసటగా నిలుస్తోంది. ఇప్పటికే యుద్ధానికి అవసరమైన ఆయుధాలను సరఫరా చేసింది. తాజాగా 120ఎంఎం యురేనియం ట్యాంక్ రౌండ్లను సరఫరా చేసేందుకు అంగీకరించింది. వీటిని ఎం1 అబ్రామ్స్ ట్యాంకుల్లో వాడనున్నారు. అయితే ఈ ఏడాది చివరకు వరకు ఈ ఆయుధాలను ఉక్రెయిన్‌కు చేరవేయనున్నారు. ఆంటోనీ బ్లింకెన్ ఉక్రెయిన్‌లో పర్యటన సందర్భంగా ఈ ఒప్పందం కుదిరింది.

గోసంరక్షణ బాధ్యత భారతీయులందరిపైనా ఉంది : టీటీడీ చైర్మన్

తిరుపతి, సెప్టెంబర్ 7: గోవు హిందువులకు తల్లి లాంటిదని, భగవంతునితో సమానంగా భావించి పూజలు చేస్తారని, అలాంటి గోవును సంరక్షించుకోవాల్సిన బాధ్యత భారతీయులందరిపైనా ఉందని టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి ఎర్కొన్నారు. గోకులాష్టమి సందర్భంగా గురువారం టీటీడీ ఎస్వీ గోసంరక్షణశాలలో గోకులాష్టమి-గోపూజ మహోత్సవాలు నిర్వహించారు. అలిపిరి వద్ద గల సప్తగోప్రదక్షిణ మందిరంలో వేణుగోపాల స్వామివారికి అభిషేకం చేశారు.

గోశాలలో జరిగిన కార్యక్రమంలో చైర్మన్ మీడియాతో మాట్లాడారు. గోశాలలో సాహివాల్ గోసంతతి అభివృద్ధి కోసం చేపడుతున్న చర్యలను గుర్తించి రెండు రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం రూ.40 కోట్ల గ్రాంట్ అందించిందని వెల్లడించారు. టీటీడీ (ఎఆ) కొన్ని సంవత్సరాలుగా గోసంరక్షణ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తోందని చెప్పారు. గోమాత విశిష్టతను తెలిపేలా అవసరమైన రైతులకు గోవులను దానంగా ఇస్తున్నట్టు చెప్పారు.పూర్వపు రోజుల్లో ప్రతి రైతు ఇంట్లో గోవులు ఉండేవని, గతంలో ఒట్టిపోయిన గోవులను రైతులు గోశాలకు ఇస్తే, వాటిని సంరక్షించేవారని వివరించారు. గతంలో తాను చైర్మన్ గా ఉన్నప్పుడు వందే గోమాతరం పేరుతో అంతర్జాతీయ సదస్సు నిర్వహించామని, ఇద్దరు నోబెల్ గ్రహీతలు కూడా ఇందులో పాల్గొని గో ఉత్పత్తులు మానవాళికి ఏ విధంగా ఉపయోగపడతాయనే విషయంపై చర్చించారని చెప్పారు.అనంతరం వేణుగోపాల స్వామిని చైర్మన్ దర్శించుకున్నారు. అక్కడినుంచి గో మందిరానికి చేరుకుని, గోవు, దూడకు శాస్త్రబద్ధంగా పూజలు నిర్వహించి పూల దండలు వేసి, నూతన వస్త్రాలు సమర్పించారు. దాణా, మేత తినిపించి పాలు సేకరించారు.ఈ కార్యక్రమంలో ఎస్వీ గో సంరక్షణ కమిటీ సభ్యులు రామ్ సునీల్ రెడ్డి, సీబీ ఎస్వో నరసింహ కిషోర్, గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథ రెడ్డి, డిప్యూటీ ఈవో శాంతి పాల్గొన్నారు.

టార్గెట్ దిశగా దూసుకెళ్తోన్న ఆదిత్య-ఎల్1

- సెల్ఫీ తీసుకున్న ఆదిత్య-ఎల్1.. వీడియో షేర్ చేసిన ఇస్రో

హైదరాబాద్ సెప్టెంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: సూర్యుడి అధ్యయనం కోసం చేపట్టిన ఆదిత్య-ఎల్1టార్గెట్ దిశగా దూసుకెళ్తోంది. అయితే ఆగస్టు 4వ తేదీన ఆదిత్య సెల్ఫీ తీసుకున్నది. ఆ ఫోటోను ఇవాళ ఇస్రో షేర్ చేసింది. తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో ఆ పిక్‌కు చెందిన వీడియోను పోస్టు చేసింది. ఆదిత్య ఎల్1కు ఉన్న కెమెరాకు.. వీఈఎల్‌సీ, ఎస్‌యూఐటీ పరికరాలు ఆ ఫోటోలో స్పష్టంగా కనిపించాయి. ఇక ఆదిత్య కెమెరాలకు భూమి, చంద్రుడు కూడా చిక్కాయి. ఆ ఫోటోలను కూడా ఆగస్టు 4వ తేదీన ఆదిత్య తీసింది. సెల్ఫీతో పాటు భూమి, చంద్రుడు ఉన్న వీడియోను ఇస్రో ట్వీట్ చేసింది. 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎల్1 పాయింట్ వద్దకు ఆదిత్య వెళ్తున్న విషయం తెలిసింది.

దేశం పేరు మార్పు, సనాతన ధర్మం అంశంపై మంత్రులకు ప్రధాని కీలక సూచనలు

న్యూ డిల్లీ సెప్టెంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్)సనాతన ధర్మం' పై ఓ వైపు తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలు దుమారం రేపుతుంటే.. ఇలాంటి సమయంలో 'ఇండియా' పేరు మార్పు అంశం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ రెండు అంశాలపై రాజకీయంగా తీవ్ర దుమారం రేగుతోంది. ముఖ్యంగా దేశం పేరు మార్పు అంశంపై కేంద్ర ప్రభుత్వంపై విపక్షాలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. మరోవైపు ఉదయనిధి వ్యాఖ్యలపై కేంద్ర మంత్రులు కూడా అదే స్థాయిలో విరుచుకుపడుతున్నారు. తాజాగా ఈ రెండు అంశాలపై ప్రధాని మోదీ స్పందించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు కేంద్ర మంత్రులకు కీలక సూచనలు చేసినట్లు సమాచారం అందుతోంది. 'ఇండియా' పేరు మార్పు, సనాతన ధర్మం అంశాలపై ఆచితూచి మాట్లాడాలని కేంద్ర మంత్రులకు ప్రధాని సూచించినట్లు సమాచారం. 'భారత్' అంశంపై అతిగా స్పందించొద్దని కేంద్ర మంత్రులకు చెప్పినట్టు జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. అయితే, ఉదయనిధి వ్యాఖ్యలను మాత్రం సమర్థవంతంగా తిప్పికొట్టాలని ఆయన సూచించినట్లు తెలిసింది.

జిగేల్ అనిపించేదంతా అభివృద్ధికాదు..!

- తొమ్మిదిన్నరేళ్లలో బీఆర్ఎస్ చేసిందిశూన్యం
- జిల్లాకాంగ్రెస్ నాయకులు మువ్వావిజయబాబు
- మూడవడివిజన్ లో కొనసాగినగడపగడపకు కాంగ్రెస్

ఖమ్మం, సెప్టెంబర్ 7: (నేటినిజం ప్రతినిధి): జిగేల్ అనిపించేలా నాలుగు వీధిలైట్లు ఏర్పాటు చేయడం....మూడు రోడ్లు వేయడం....ఒకటి రెండు కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వడం అభివృద్ధి కాదని జిల్లా కాంగ్రెస్ నాయకులు డీసీసీబీ మాజీ ఛైర్మన్ మువ్వా విజయబాబు పేర్కొన్నారు. మూడవ డివిజన్ లో బుధవారం ప్రారంభమైన గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం గురువారం కూడా కొనసాగింది. డివిజన్ లోని ప్రతి గడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మువ్వా మాట్లాడుతూ...గడిచిన తొమ్మిదిన్నరేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఖమ్మం నియోజకవర్గానికి చేసింది శూన్యమని విమర్శించారు. ఎంతోమంది అర్హులున్నా వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదని మండిపడ్డారు. వృద్ధాప్య, వితంతు పెన్షన్లు ఇవ్వడంలోనూ కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇళ్లు లేని నిరుపేదలందరికీ రూ.5లక్షలతో ఇందిరమ్మ ఇళ్లు, అర్హులైన వారందికీ రూ.4వేల పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఆశీర్వాదించాలని స్థానిక ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ మలీదు జగన్, నాయకులు మందడపు తిరుమలరావు, బోడా శ్రావణ్ కుమార్, చంద్రం, కాంపాటి వెంకన్న, నరాల నరేష్, మాలోత్ రాము తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులు కొనసాగాలంటే బీఆర్ఎస్‌నే గెలిపించాలి : మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నల్గొండ, సెప్టెంబర్ 7: తెలంగాణ రాష్ట్రం తొమ్మిదిన్నర ఏండ్లలో ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పల్లెలు, పట్టణాలు గొప్పగా అభివృద్ధి చెందాయని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. గురువారం దామరచర్ల మండలం కల్లెపల్లి గ్రామంలో బంగారు మైసమ్మ ఆలయ భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తండాలను గ్రామ పంచాయతీ

మత విశ్వాసాలపై విమర్శలు సముచితమా?!

ఇటీవల తమిళనాడు సిఎం స్టాలిన్ కుమారుడు ఉదయనిధి సనాతన ధర్మంపై చేసిన తీవ్ర వ్యాఖ్యలతో దేశవ్యాప్తంగా దుమారం రేగుతున్నది. గత శనివారం చెన్నై నగరంలో నిర్వహించిన 'సనాతన ఒళిప్పు మానాడు (సనాతన ధర్మ నిర్మూలన)' సదస్సులో డియంకె యువనేత, మంత్రి అయిన ఉదయనిధి మాట్లాడుతూ సనాతన ధర్మం అనేది మలేరియా, డెంగ్యూ లాంటి రోగమని, దానిని వ్యతిరేకించడం కాకుండా పూర్తిగా నిర్మూలించాలని తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. సనాతనాన్ని వ్యతిరేకిస్తే సరిపోదంటూనే దోమలు, కరోనా వైరస్‌ల వలె ఆ ధర్మాన్ని నిర్మూలించడమే మంచి మార్గం అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం సముచితంగా కనిపించడం లేదు. ఎవరి నమ్మకాలు వారివి. ఒకరి విశ్వాసాలను మరొకరు నమ్మకపోవచ్చు, కాని దానిని తీవ్రమైన స్వరంతో వ్యతిరేకిస్తూ, తీవ్ర విమర్శలు చేయడం విజ్ఞులైన వారికి సరికాదు. ఇలాంటి అర్థం లేని, అజ్ఞానుల వ్యాఖ్యలు దేశవాసుల ద్వేషాగ్నికి ఆజ్యం పోస్తున్నాయని నిపుణులు పేర్కొనడం గమనిస్తున్నాం.

'భారత్'గా పేరు మార్పు వార్తలు:

ఇదే క్రమంలో ఆంగ్లేయులు వాడిన 'ఇండియా' పేరును 'భారత్'గా మార్చాలంటూ కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పట్టడం కూడా చర్చనీయాంశంగా మారింది. ఉదయనిధి సనాతన ధర్మంపై అభిప్రాయాలకు, మన దేశ పేరును మార్చడానికి చేస్తున్న ప్రయత్నాలకు సంబంధం లేనప్పటికీ ప్రపంచవ్యాప్తంగా భారతీయ సంతతితో పాటు ఇతర పౌర సమాజం కూడా ఈ విషయ అవగాహనకు ప్రయత్నాలు చేస్తున్నది. మన దేశ వారసత్వ మూలాలకు సరిపోయే "భారత్" అనే పేరు సముచితంగా ఉందని మెజారిటీ పౌరులు అంగీకరిస్తున్నట్లు మీడియా ద్వారా తెలుస్తున్నది. తెల్ల దొరల్ని తరిమి కొట్టి స్వతంత్ర భారతంగా 75 ఏండ్లు గడిచినప్పటికీ వారు పెట్టిన ఆంగ్ల పేరును మార్చకపోవడం విడ్డూరంగా ఉందని దేశ భక్తి పరులు వాపోతున్నారు. సింధు అనే సంస్కృత పదం నుంచి ఇండస్, ఇండియా ఆవిర్భవించిందని నమ్ముతున్నాం. కాని ఇండియా అంటే 'ఇండిపెండెంట్ నేషన్ డిక్లేర్డ్ ఇన్ ఆగష్టు' అనే అర్థం కూడా ప్రచారం జరుగుతున్నది. ప్రాచీన కాలంలో మన దేశాన్ని సంస్కృతంలో "భారత్" లేదా "భరతఖండం" అని పిలిచేవారు. మహాభారతం ప్రకారం, భరత చక్రవర్తి అనే రాజు పేరుతో భారతదేశాన్ని 'భరతవర్ష' లేదా 'భరత భూమి' అని పిలుస్తూ వస్తున్నాం. హైందవుల నేలగా భారతావనికి 'హిందూస్థాన్' అనే పేరు కూడా బహుళ ప్రచారంలో ఉన్నది. నేడు కాంగ్రేస్ నాయకత్వంలో ఏర్పడిన కూటమికి 'ఇండియా (ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంట్ ఇన్‌క్లూజివ్ అలియన్స్)' అని పేరు పెట్టడంతో దేశం పేరు మార్చడానికి కేంద్రప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనే ప్రతిపక్షాల విమర్శలు కూడా ఘాటుగా వినిపిస్తున్నాయి.

సనాతన దివ్య భారతం:

అందరికీ ఆమోదయోగ్య ఆచరణీయ కార్యమే ధర్మమని, భవ్య భారతంలో జనించిన ఆధ్యాత్మిక సాంప్రదాయమే హిందూ ధర్మమని, ఈ పురాతన అంతమే లేని నిరంతర శాశ్వత సంస్కృతికి అమూల్య సంపదనే 'సనాతన ధర్మం' అని, మతమనేది సకల జనుల ప్రగాఢ ప్రశాంత జీవనశైలి అభిప్రాయమని అర్థం చేసుకోవాలి. మూఢ విశ్వాసాలపై గుడ్డిగా ఆధారపడకుండా సత్యాన్ని పరిశోధించి మత బోధనలను అవగతం చేసుకోవాలని, మన కర్మలే మనకు స్వర్గాన్ని లేదా నరకాన్ని పరిచయం చేస్తాయని తెలుసుకోవాలి. ప్రపంచం దైవత్వంతో నిండి ఉందని, ప్రకృతితో పాటు ప్రాణికోటిని కాపాడడమే హిందూ ధర్మ మూల బోధనయని గమనించాలి. సకల ప్రాణుల సేవయే మాధవ సేవ అంటూ, పంచభూతాలతో సృష్టి ఏర్పడిందని తెలుసుకోవాలి. మన అంతరంగంలో దాగిన తెలివి, జ్ఞానం, ఆత్మల వలె విశ్వంలో బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఉన్నారని గుర్తుంచుకోవాలి. అనిర్వచనీయ పవిత్ర అనంతమైన శక్తినే దేవుడు అని భావిస్తున్నాం. శివ పరమాత్మ, గౌరీ మాత శక్తి కలయికతోనే సృష్టి ఏర్పడింది. ఆత్మ అనేది శాశ్వతం, నిరాకారం, బ్రహ్మం, అద్వితీయం, గుణ రహితం అని తెలుసుకుంటున్నాం. ఆత్మ జ్ఞానమే బ్రహ్మ జ్ఞానమని, ఆత్మ జ్ఞానంతోనే మోక్షం సిద్ధిస్తుందని మన ఉపనిషత్తులు బోధిస్తున్నాయి. హిందు మతంలో కుల, వర్ణ, వర్గ, తరగతులతో సంబంధం లేదని, అందరూ సమానమనే భావనలు దాగి ఉన్నాయని తెలుసుకోవాలి. నిజాయితీ, స్వచ్ఛత, సద్భావన, దయ, సహనం, స్వీయ నిగ్రహం, ఔదార్యం, సన్యాసం వంటి సద్గుణాల జీవన పునాదుల మీద హైందవ దివ్యత్వ దేవాలయం నిర్మితమై ఉందని నమ్మాలి.

సింధు, ఇండస్, హిందూ, ఇండియా:

ఫార్సీలు ముందు వాడిన 'హిందూ' పదం, వాడుకలో 'సింధు'గా మారి, సింధు నది ఒడ్డున వెలసిన ఆవాసాలను హిందూ సమాజంగా పిలవడం పరిపాటి అయ్యింది. హిందూ ధర్మానికి పునాదులుగా అతి ప్రాచీనమైన ఇతిహాసాలు, వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులు, తంత్రాలు, ఆగమాలు ఒక దివ్యమైన నాగరికతకు మూలం అయ్యాయి. పరులకే కాకుండా సకల జీవకోటికి హాని లేదా బాధ తలపెట్టకుండా మన పనులను ఏకాగ్రతతో మనం పూర్తి చేయడమే ధర్మం అని తెలుసుకోవాలి. మతం మూఢ విశ్వాసమైతే ప్రపంచం నరక కూపం అవుతుంది. ధర్మం మాత్రమే విశ్వాన్ని కాపాడే ఏకైక సాధనం. హిందువులు ప్రధానంగా భారత్, బంగ్లాదేశ్, శ్రీలంక, ఇండోనేషియా, సింగపూర్, మారిషస్, ఫిజియా, గయానా, ట్రినిడాడ్, టుబాగో, అమెరికా, రష్యా, చైనా లాంటి ప్రపంచ దేశాల్లో సుఖ జీవనం సాగిస్తున్నారు. విగ్రహారాధన, మంత్రారాధన, యజ్ఞకాండలు, హిందూమతాచారాలు, వ్యవహారాలు, విశ్వాసాలు మొదలగునవి మన సనాతన భారత నమ్మకాలు. 5500 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన సనాతన హిందూ ధర్మం నేడు ప్రపంచానికి శాంతియుత సహజీవన, పరమత సహన బోధనలు చేస్తున్నదని తెలుసుకోవాలి.

హైందవ మత విలక్షణతలు:

విలక్షణమైన హైందవ మతం ఏకేశ్వరోపాసన, నాస్తిక వాదం,ఆస్తిక వాదం, ద్వైతం, అద్వైతం లాంటి పలు విశ్వాసాల సమ్మేళనమని అర్థం చేసుకోవాలి. కర్మ అనగా మనం చేసే పని, చేతలు, విధి నిర్వహణ, కార్యాచరణ నియమాలు అని తెలుసుకోవాలి. మనం చేసిన కర్మలే మనకు మరో జన్మకు దారి తీస్తాయి. చర్య, ప్రతిచర్య, జననం, మరణం, పునర్జన్మ అను చక్రాన్ని సంసారంగా పిలుస్తున్నాం. జీవిత పరమార్థం పరమాత్మలో ఐక్యం కావడమని, దీనిని మోక్షం అని అంటున్నాం. కామం (శారీరక సుఖాలు), అర్థం(ధనం, కీర్తి సంపాదనలు), ధర్మం(సామాజిక నియమాలకు కట్టుబడి జీవించడం), మోక్షం(పునర్జన్మ రాహిత్యం, సంసార చక్రం నుండి విడుదల) అనే నాలుగు పురుషార్థాలను గృహస్థ ధర్మం బోధిస్తున్నది. ధర్మ బద్ధంగా కోరికల్ని అదుపు చేసుకుంటూ, ధనాన్ని సంపాదిస్తూ మోక్షాన్ని పొందడానికి ప్రయత్నం చేయాలి. ఆధ్యాత్మిక లక్ష్యాలను చేరుకోవడానికి భక్తి, కర్మ, రాజ, జ్ఞాన యోగ మార్గాలను అనుసరించాలి. మతిలేని మత విమర్శలు, ప్రశాంతతకు తూట్లు పొడిచే ఉదయనిధుల వ్యాఖ్యలను ముక్తఖంఠంతో వ్యతిరేకించాల్సిందే. తెల్ల దొంగల పెట్టిన ఆంగ్ల ఉచ్చరణకు దగ్గరగా ఉన్న 'ఇండియా' పేరుకు బదులుగా ఉచ్చరించటానికి మన భాషలకు సమీపంగా ఉన్న 'భారత్'గా మార్చడం సముచితంగా, సత్వర అవసరంగా అధిక శాతం జనులు నమ్ముతున్నారు. భారత రాజ్యాంగంలో కూడా "ఇండియా, అనగా భారత్, వివిధ రాష్ట్రాల సమ్మేళనం(ఇండియా, దట్ ఈజ్, భారత్ షల్ బి ఏ యూనియన్ ఆఫ్ స్టేట్స్)" అంటూ పేర్కొనబడిన విషయం మనకు విధితమే. దివ్య, భవ్య భారత్ పేరు మార్పును రాజకీయ విష వలయంలోకి ఈడ్చవద్దని, అంతర్జాతీయ స్థాయిలో మనదైన 'భారత్' నామం ప్రతిధ్వనించాలని కోరుకుందాం, సుస్థిరాభి వృద్ధి దిశగా పయనిస్తూ ప్రపంచ దేశాలకే 'యువ భారత్' దారి దీపం కావాలని కోరుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

రానున్న సాధారణ ఎన్నికల దృష్ట్యా సరిహద్దు రాష్ట్ర జిల్లాల పోలీస్ అధికారులతో సమావేశం

-హాజరైన సరిహద్దు రాష్ట్ర బీదర్ జిల్లా ఎస్పీ చెన్నబసవన్న ఐ.పి.యస్., కామారెడ్డి జిల్లా ఎస్పీ బి. శ్రీనివాసరెడ్డి

-పరస్పరం సమాచార వ్యవస్థను సమన్వయం చేసుకొంటూ, ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకోవాలి - సంగారెడ్డి జిల్లా ఎస్పీ యం. రమణ కుమార్

సంగారెడ్డి, సెప్టెంబర్ 07 (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఎలెక్షన్ కమిషన్ ఆదేశానుసారం తెలంగాణ సరిహద్దు జిల్లాలైన బీదర్, కాలబురగి జిల్లాల ఉన్నతాధికారులతో మరియు కామారెడ్డి జిల్లా పోలీస్ అధికారులుతో జహీరాబాద్ లోని మహీంద్రా గెస్ట్ హౌజ్ లో సమావేశమై, తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే సాధారణ ఎన్నికల దృష్ట్యా సరిహద్దు ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏ విధమైన ప్రణాళికలను అనుసరించాలి, ఇరు జిల్లాల అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సంఘవ్యతిరేక శక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా, ఎన్నికల సమయంలో మద్యం, నగదు సరఫరా నియంత్రణ కొరకు చేపట్టాల్సిన చర్యల గురించి సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా ఎస్పీ యం.రమణ కుమార్ మాట్లాడుతూ సరిహద్దు ప్రాంతాల్లో ఎన్నికల ముందు, ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్రంలోనికి ఇతర జిల్లాల నుండి ఎలాంటి మద్యం గాని, నగదు గాని మరే ఇతర వస్తువుల అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టంగా భద్రత ఏర్పాట్లు చూసుకోవాలని, సంఘ విద్రోహ శక్తులు జిల్లాలోనికి ప్రవేశించి అల్లర్లు సృష్టించకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. పరస్పరం సమాచార వ్యవస్థను సమన్వయం చేసుకొంటూ, ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకోవాడం ద్వారా అనేక రకాల నేరాలను అరికట్టవచ్చు అన్నారు. సరిహద్దు ప్రాంతాల్లో ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు చేపట్టాలని, గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు పాల్పడే నేరస్తులపై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికలు సజావుగా జరగడంలో మీ వంతు పాత్ర ఖచ్చితంగా అవసరం అని బీదర్ జిల్లా ఎస్పీని కోరారు.

అనంతరం బీదర్ జిల్లా ఎస్పీ చెన్నబసవన్న ఐ.పి.యస్. మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్ర ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకోవడంలో తెలంగాణ రాష్ట్ర పోలీసుల పాత్ర ఎంతగానో ఉందని, అందుకు తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖకు కృతజ్ఞతలు తెలియజేశారు. కర్ణాటక రాష్ట్రంలో ఎన్నికలు ఏవిధంగానైతే ప్రశాంతంగా నిర్వహించుకోవడం జరిగిందో అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకోవడంలో అన్నిరకాలుగా సహాయ సహకారాలు అందిస్తాం అని అన్నారు.

ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా అదనపు ఎస్పీ పి.అశోక్, వెంకారెడ్డి ఆర్.డి.ఒ, జహీరాబాద్, వెంకటేశ్ ఆర్.డి.ఒ. నారాయణ్ ఖేడ్, రఘు డియస్పి జహీరాబాద్, వెంకట్ రెడ్డి డియస్పి నారాయణ్ ఖేడ్, డియస్పి పవర్ శెట్టి బాల్కి, రాధిక రెడ్డి యఫ్.ఆర్.ఒ. సంగారెడ్డి, చేంద్రశేఖర్ యఫ్.ఆర్.ఒ. నారాయణ్ ఖేడ్, సుభాష్ యం.వి.ఐ. మద్నూర్, శివలింగం ఇన్స్పెక్టర్ యస్.బి ఇతర జిల్లాల ఇన్స్పెక్టర్స్, యస్.ఐ లు, తదితరులు పాల్గొన్నారు.

మాటలు చెప్పేది కాదు.. అభివృద్ధి చేసేదే తమ ప్రభుత్వం- కూసుకుంట్ల

నల్గొండ, సెప్టెంబర్ 7:తమది మాటలు చెప్పే ప్రభుత్వం కాదని, అభివృద్ధి చేసి చూపించేదే తమ ప్రభుత్వమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈరోజు మండల కేంద్రంలోని వ్యాపార సముదాయాల వెనుక భాగంలో గల ప్రధాన మురికి కాలువను గతంలో పరిశీలించి అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన ప్రకారం నెల రోజుల్లో అండర్ డ్రైనేజీ పనులను పూర్తి చేసి మాట నిలబెట్టుకున్నారు.

కాలనీవాసుల అభీష్టం మేరకు ఆ ప్రాంతాన్ని ఈ రోజు పరిశీలించడం జరిగింది.

అడుగడుగునా కాలనీవాసులు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి ఘన స్వాగతం పలుకుతూ.. శాలువతో సన్మానించారు. తమ సమస్యను త్వరితగతిన పూర్తి చేయించిన ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలుపుతూ రాబోయే ఎలక్షన్లో తమ వంతు గెలుపుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

అనంతరం ఎనిమిదో వార్డులో కాలినడకన తిరుగుతూ వార్డు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా అవసరమైన డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బండ పురుషోత్తం రెడ్డి, ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏరుకొండ శ్రీనివాస్, నాయకులు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, ఈద శరత్ బాబు, రావిరాల కుమారస్వామి, పందుల శ్రీను, యదవల్లి సురేష్, వార్డు మెంబర్లు యర్రబెల్లి శంకర్ రెడ్డి, పాలకూరి అశోక్, నరేష్, వట్టికోటి నరసింహ, పెరుమాళ్ళ ప్రణయ్, ఏర్పుల స్వామి, దుబ్బ రవి, దుబ్బ రాజు, మార్నేని భాస్కర్, ఎండి వాజిద్, పందుల పాపయ్య, పందుల లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

జకార్తా పర్యటన సందర్భంగా ప్రధాని వీడ్కోలు ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7: ఆసియాన్ సంబంధిత సమావేశాల్లో పాల్గొనడం కోసం గౌరవనీయ జోకో విడోడో ఆహ్వానం మేరకు నేను ఇండోనేషియా రాజధాని జకార్తా పర్యటనకు బయల్దేరుతున్నాను. ఈ పర్యటనలో భాగంగా 20వ ఆసియాన్-భారత శిఖరాగ్ర సదస్సులో పాల్గొనడం నా తొలి కార్యక్రమం. ఈ సందర్భంగా ఆసియాన్ కూటమి దేశాల అధినేతలతో సంభాషణల్లో పాల్గొనబోతున్నాను. ఆసియాన్-భారత సంబంధాలు నాలుగో దశాబ్దంలో ప్రవేశించిన నేపథ్యంలో ఈ భాగస్వామ్యం భవిష్యత్ పరిణామాలపై మా మధ్య ప్రధానంగా చర్చ సాగుతుంది.

భారత్ అనుసరిస్తున్న "తూర్పు కార్యాచరణ" విధానం మూలస్తంభాల్లో ఆసియాన్ కూటమితో సంబంధాలు కూడా ఒకటిగా ఉంది. ఈ నేపథ్యంలో గత సంవత్సరం కుదుర్చుకున్న సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం స్నేహ సంబంధాలకు నూతనోత్తేజం ఇచ్చింది.

నా పర్యటనలో రెండో కార్యక్రమం కింద 18వ ఆసియా శిఖరాగ్ర సదస్సులోనూ పాల్గొంటాను. ఆహార- ఇంధన భద్రత, పర్యావరణం, ఆరోగ్యం. డిజిటల్ పరివర్తనసహా కీలక ప్రాంతీయ అంశాలపై చర్చలకు ఈ వేదిక ఎంతో ఉపయుక్తం. ఈ ప్రపంచ సవాళ్లను సమష్టిగా ఎదుర్కొనడంలో ఆచరణాత్మక సహకార చర్యలపై తూర్పు ఆసియా శిఖరాగ్ర సదస్సుకు హాజరయ్యే ఇతర దేశాల అధినేతలతో అభిప్రాయాల మార్పిడికి నేను సిద్ధంగా ఉన్నాను.

గత సంవత్సరం బాలిలో జి-20 శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు ఇండోనేషియా సందర్శించిన నాటి ఉల్లాసపూరిత జ్ఞాపకాలను నేనిప్పుడు మననం చేసుకుంటున్నాను. ఈ నేపథ్యంలో ప్రస్తుత పర్యటన ఆసియాన్ దేశాలతో మన స్నేహ సంబంధాలను మరింత విస్తృతం చేయగలదని నా దృఢ విశ్వాసం.

విపక్షాలు తమ కూటమికి 'భారత్' అని పేరు పెట్టుకోవాలి

- కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్

న్యూ డిల్లీ సెప్టెంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);కేంద్ర ప్రభుత్వం త్వరలో దేశం పేరును 'ఇండియా' నుంచి 'భారత్' గా మారుస్తుందంటూ వార్తలు వస్తున్నాయి. దీంతో ప్రస్తుతం ఈ అంశం కాస్తా రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. కాగా, విపక్ష కూటమి 'ఇండియా' అని పేరు పేట్టుకోవడం వల్లనే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశం పేరును 'భారత్'గా మార్చాలనుకుం టోందంటూ వాదనలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ అంశంపై కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ స్పందించారు. ఈ మేరకు విపక్ష కూటమికి కీలక సూచన చేశారు.'విపక్షాలు తమ కూటమికి 'భారత్' అని పేరు పెట్టుకోవాలి. అప్పుడే అధికార పక్షం పేర్లు మార్చే వికృత క్రీడను ఆపేసే అవకాశం ఉంది. అందుకే ప్రతిపక్షాల కూటమి 'ఇండియా'కు బదులు 'భారత్' అని అర్థం వచ్చే పేరు పెట్టుకోవాలి.

బ్రిక్స్ సదస్సు నోటిఫికేషన్‌లోనే భారత్ ప్రస్తావన..

న్యూ డిల్లీ సెప్టెంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఇండియా పేరు మార్పుపై ప్రస్తుతం దేశవ్యాప్తంగా రాజకీయ దుమారం రేపుతోంది. ఈనెల 9-10 తేదీల్లో ఢిల్లీలో జరగబోయే జీ20 సదస్సు సందర్భంగా ఏర్పాటు చేసిన విందు ఆహ్వాన పత్రికల్లో 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా'కు బదులుగా 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని ఉండటంతో ఈ అంశం కాస్తా తెరపైకి వచ్చింది. అయితే, ఇలా అధికారిక కార్యక్రమాల ఆహ్వాన పత్రికల్లో 'ఇండియా'కు బదులుగా 'భారత్' అని ప్రస్తావించడం ఇది మొదటి సారి కాదు. ఆగస్టులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దక్షిణాఫ్రికాలో జరిగిన 15వ బ్రిక్స్) సదస్సుకు హాజరైన విషయం తెలిసిందే. ఆ తర్వాత గ్రీస్‌ను కూడా సందర్శించారు. ఆగస్ట్ 22-25 మధ్య ఆయన రెండు దేశాల్లో పర్యటించారు. ఈ పర్యటనకు సంబంధించిన ప్రభుత్వ నోటిఫికేషన్‌లో కూడా ఆయనను 'ది ప్రైమ్ మినిస్టర్ ఆఫ్ భారత్' అనే పేర్కొన్నారు. కాగా, ఇండోనేషియాలో నేటి నుంచి జరగనున్న ఆసియాన్ సదస్సు ఆహ్వాన పత్రికలో కూడా 'ప్రైమ్ మినిస్టర్ ఆఫ్ ఇండియా'కు బదులుగా 'ప్రైమ్ మినిస్టర్ ఆఫ్ భారత్' అనే ప్రస్తావించారు. ప్రధాని మోదీ నేడు ఇండోనేషియా పర్యటనకు వెళ్తున్న విషయం తెలిసిందే. అక్కడ జరిగే 20వ ఆసియన్-ఇండియా సమ్మిట్‌లో ఆయన పాల్గొంటారు. దీనితో పాటు 18వ ఈస్ట్ ఏషియా సదస్సులోనూ ఆయన పాల్గొననున్నారు. ఆ వేడుకల కోసం రూపొందించిన ఆహ్వాన పత్రికలో 'ప్రైమ్ మినిస్టర్ ఆఫ్ భారత్'గా రాశారు. దేశం పేరును మార్చాలని కేంద్ర సర్కార్ భావిస్తున్న నేపథ్యంలో.. ఆసియాన్ ఇన్విటేషన్ లేఖలో ప్రైమ్ మినిస్టర్ ఆఫ్ భారత్‌గా పేర్కొనడం మరోసారి చర్చనీయాంశమైంది.కేంద్ర ప్రభుత్వం త్వరలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల నిర్వహణకు సిద్ధమైన వేళ.. ఇండియా పేరును భారత్‌గా మారుస్తారన్న ప్రచారం జరుగుతోంది. సెప్టెంబర్ 18 నుంచి 22 వరకు ఐదు రోజుల పాటు జరిగే ఈ సమావేశాల్లో నరేంద్ర మోదీ సర్కార్ ఇండియా పేరును మార్చే ప్రతిపాదనను సభ్యుల ముందుంచనుందని తెలుస్తోంది. రాజ్యాంగ సవరణ ద్వారా ఇండియా పేరును భారత్ గా మార్చే ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం చేపడుతోందని.. ఇండియా పేరు మార్చుతూ సభలో తాజా తీర్మానం ఆమోదించేందుకు మోదీ సర్కార్ పావులు కదుపుతోందని వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రపతి భవన్ నుంచి జీ20 ప్రతినిధులకు అధికారిక సమాచారంలో ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా స్థానంలో ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని రాసిఉండటం పేరు మార్పు ప్రతిపాదనకు బలం చేకూరుస్తోంది. కాంగ్రెస్ నేత జైరాం రమేష్ ఈ లేఖను ట్వీట్ చేస్తూ ఈ వార్త నిజం కావచ్చని రాసుకొచ్చారు. దీంతో ఈ అంశం కాస్తా తీవ్ర చర్చనీయాంశమైంది.

బేటరీ ఎనర్జీస్టోరేజ్ సిస్టమ్స్ (బిఇఎస్ఎస్) యొక్క అభివృద్ధి కి గాను వాయబిలిటీ గ్యాప్ ఫండింగ్‌అని పేరు పెట్టిన ఒక పథకానికి ఆమోదాన్ని తెలిపిన మంత్రిమండలి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7:బేటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ (బిఇఎస్ఎస్) ను అభివృద్ధి పరచడం కోసం ఉద్దేశించిన వాయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (విజిఎఫ్) స్కీము కు గౌరవనీయ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం ఆమోదాన్ని తెలిపింది. ఆమోదాన్ని ఇచ్చిన ఈ పథకం లో భాగం గా, మూలధన వ్యయం లో 40 శాతం వరకు ఆర్థిక సహాయాన్ని వాయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (విజిఎఫ్) రూపం లో బడ్జెటరీ సపోర్టు గా అందజేయాలని ప్రతిపాదించడమైంది. ఈ పథకం ద్వారా 4,000 ఎమ్ డబ్ల్యుహెచ్ లతో కూడిన బిఇఎస్ఎస్ ప్రాజెక్టుల ను 2030-31 కల్లా అభివృద్ధిపరచడం జరుగుతుంది. ప్రభుత్వం చేపట్టిన పర్యావరణ అనుకూల చర్య ల పొడవాటి జాబితా లో ఒక మహత్తర చర్య అని చెప్పదగిన ఈ చర్య, బేటరీ నిలవ వ్యవస్థ ల కు అయ్యే వ్యయాన్ని తగ్గించడం తో పాటుగా వాటి యొక్క లాభదాయకత ను పెంచుతుందన్న ఆశ కూడా ఉంది.

సౌర విద్యుత్తు మరియు పవన విద్యుత్తు ల వంటి నవీకరణ యోగ్య శక్తి వనరుల సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడం కోసం రూపుదిద్దిన ఈ పథకం లక్ష్యమల్లా స్వచ్ఛమైనటువంటి, ఆధారపడదగినటువంటి మరియు తక్కువ ఖర్చు తో కూడిన టువంటి విద్యుత్తు ను పౌరుల కు అందజేయాలన్నదే. 3,760 కోట్ల రూపాయల మేరకు బడ్జెటరీ సపోర్టు సహా 9,400 కోట్ల రూపాయల ఆరంభిక పెట్టుబడి తో తలపెట్టిన బిఇఎస్ఎస్ స్కీమ్ తాలూకు విజిఎఫ్ చాలా కాలం పాటు ఉపయోగం లో ఉండే శక్తి సంబంధి పరిష్కారాల పట్ల ప్రభుత్వం యొక్క వచనబద్ధత ను స్పష్టంచేస్తోంది. విజిఎఫ్ రూపేణా సమర్థన ను ఇవ్వజూపడం ద్వారా, ఈ పథకం ఒక్కో కిలో వాట్-అవర్ (కెడబ్ల్యుహెచ్) కు 5.50-6.60 రూపాయల శ్రేణి లో లెవెలైజ్ డ్ కాస్ట్ ఆఫ్ స్టోరేజ్ (ఎల్ సిఒఎస్) ను సాధించాలి అని లక్ష్యం గా పెట్టుకొంది. దేశవ్యాప్తం గా విద్యుత్తు కు గిరాకీ బాగా ఎక్కువ గా ఉండే సందర్భాల లో నిలవ చేసిన నవీకరణ యోగ్య శక్తి అనేది ఒక ఆచరణీయమైన ఐచ్ఛికం గా తన వంతు పాత్ర ను పోషిస్తుంది. బిఇఎస్ఎస్ ప్రాజెక్టుల అమలు లో వేరు వేరు దశల కు ముడి పెట్టి విజిఎఫ్ ను అయిదు విడతల లో అందించడం జరుగుతుంది. ఈ పథకం తాలూకు లాభాలు వినియోగదారుల కు అందేటట్లుగా చూడడాని కి బిఇఎస్ఎస్ ప్రాజెక్టు సామర్థ్యం లో కనీసం గా 85 శాతం సామర్థ్యాన్ని డిస్ట్రిబ్యూషన్ కంపెనీస్ (డిస్కమ్స్) కు అందించడం జరుగు తుంది. ఇది నవీకరణ యోగ్య శక్తి ని విద్యుత్తు గ్రిడ్ లో జతపరచే అవకా శాల ను వృద్ధి చెందింపచేయడం ఒక్కటే కాకుండా ప్రసారం సంబంధి నెట్ వర్క్ ల వినియోగం వీలైనంత ఎక్కువ స్థాయి లో ఉండేటట్లు చూసుకొంటూనే వ్యర్థాల ను కనీస స్థాయి కి పరిమితం చేయగలుగు తుంది. ఫలితం గా, ఇది బాగా ఎక్కువ ఖర్చు తో కూడినటువంటి మౌలిక సదుపాయాల సంబంధి ఉన్నతీకరణ అవశ్యకత ను తగ్గించివేస్తుంది.

విజిఎఫ్ గ్రాంటుల కు గాను బిఇఎస్ఎస్ డెవలపర్ ల ఎంపిక ను పారదర్శకమైన స్పర్థాత్మక బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా చేపట్టి, సార్వజనిక రంగ సంస్థల కు మరియు ప్రైవేటు రంగ సంస్థల కు సమానమైన అవకాశాలు లభించేటట్లు జాగ్రత తీసుకోవడం జరుగుతుంది. ఈ వైఖరి ఆరోగ్య ప్రదమైన పోటీ ని వృద్ధి చెందింప చేస్తుంది; దీనితో పాటు గా, బిఇఎస్ఎస్ కై ఒక పటిష్టమైన ఇకోసిస్టమ్ ను ప్రోత్సహిస్తుంది; చెప్పుకోదగిన స్థాయి లో పెట్టుబడుల ను ఆకర్షిస్తుంది, ఇంకా అనుబంధ పరిశ్రమల లో అవకాశాల ను ప్రసాదిస్తుంది.

స్వచ్ఛమైన ఎనర్జీ సొల్యూశన్స్ ను మరియు గ్రీన్ ఎనర్జీ సొల్యూశన్స్ ను ప్రోత్సహించాలని భారతదేశం ప్రభుత్వం కంకణం కట్టుకొంది, మరి ఈ దార్శనికత ను సాకారం చేసే దిశ లో ఒక ముఖ్యమైనటువంటి చర్య గా బిఇఎస్ఎస్ స్కీము ఉంది. నవీకరణ యోగ్య శక్తి బలాన్ని వినియోగించుకోవడం ద్వారాను మరియు బేటరీ నిలవ పద్ధతి ని అనుసరించడం ద్వారాను పౌరులు అందరికీ ఒక ఉజ్వలమైనటువంటి మరియు హరిత ప్రధానమైనటువంటి భవిష్యత్తు ను ఇవ్వాలన్నదే ప్రభుత్వం యొక్క లక్ష్యం గా ఉంది.

#

ఎస్జీటీ ఉద్యోగాలను డీఎడ్ అభ్యర్థులతో భర్తీ

7హైదరాబాద్, సెప్టెంబర్ 67 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : రాష్ట్రంలో టీచర్ పోస్టుల భర్తీ విషయమై విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకొన్నది. సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) ఉద్యోగాలను డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఎడ్) అభ్యర్థులతోనే భర్తీ చేయాలని నిర్ణయించింది. దీంతో బీఈడీ అర్హత ఉన్న అభ్యర్థులు కేవలం స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ) పోస్టులకు మాత్రమే పోటీపడాల్సి ఉంటుంది. ఎస్జీటీ పోస్టులకు బీఈడీ వారికి కూడా అర్హత కల్పిస్తూ 2018లో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్సీటీఈ) నిర్ణయం తీసుకొన్నది. అయితే ఇటీవలే రాజస్థాన్ రాష్ట్రం టీచర్ల నియామకాలపై సుప్రీంకోర్టులో కేసు వేసింది. దీనిపై ధర్మాసనం విచారణ చేపట్టి.. ప్రాథమిక పాఠశాలల్లోని టీచర్ పోస్టులను డీఎడ్ అర్హత ఉన్న వారితోనే భర్తీ చేయాలని తీర్పునిచ్చింది. ఈ తీర్పు కాపీని ఎన్సీటీఈ తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. సుప్రీం తీర్పు దేశమంతటా అమలు కానున్నది.

72,575 ఎస్జీటీ పోస్టులు

7రాష్ట్రంలో 6,612 టీచర్ ఉద్యోగాలను భర్తీ చేస్తున్నారు. వీటిలో 2,575 సెకండరీ గ్రేడ్ టీచర్ల (ఎస్జీటీ) పోస్టులే ఉన్నాయి. వాస్తవానికి ఎస్జీటీ పోస్టులను డీఎడ్ వారితో భర్తీచేసే నిబంధన గతంలో అమలైంది. తర్వాత ఈ నిబంధనను సవరించి బీఈడీ వారికి అవకాశం కల్పిస్తూ 2018లో ఎన్సీటీఈ గెజిట్‌ను జారీచేసింది. అప్పటి నుంచి రాష్ట్రంలో టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియ చేపట్టలేదు. దీంతో బీఈడీ వారు ఎస్జీటీ పోస్టులకు అర్హత సాధించలేకపోయారు. ఎన్సీటీఈ గెజిట్ ఆధారంగా ప్రాథమిక పాఠశాలల టీచర్ పోస్టులకు బీఈ డీ వారు పోటీ పడే అవకాశాన్నిస్తూ బీహార్‌లో నోటిఫికేషన్‌ను జారీచేశారు. ఈ నోటిఫికేషన్ సుప్రీంకోర్టు తీర్పు తర్వాత వెలువరించగా, ఆయా నోటిఫికేషన్ చెల్లదని తాజాగా ధర్మాసనం తీర్పునిచ్చింది. ఎస్జీటీ పోస్టులు డీఎడ్ వారితోనే భర్తీచేయాలని నిర్ణయించారు. 7

మధ్యప్రదేశ్‌లో దారుణం.. కట్నం కోసం భార్యను బావిలో వేలాడదీసిన భర్త

భోపాల్ సెప్టెంబం7 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : మధ్యప్రదేశ్‌లో దారుణం వెలుగుచూసింది. కట్నం కోసం డిమాండ్ చేస్తూ భార్యను బావిలో వేలాడదీసిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. నీముచ్‌లో ఆగస్ట్ 20న ఈ ఘటన జరిగింది. రాకేష్ కిర్ అనే వ్యక్తి తన భార్య ఉషను బావిలో వేలాడదీసి ఆ దృశ్యాలను రికార్డు చేశాడు. ఆపై వీడియోను భార్య బంధువులకు పంపడంతో వారు గ్రామస్తులను సంప్రదించి తమ కూతురును కాపాడాలని కోరారు. స్థానికులు ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో రాకేష్‌ను అరెస్ట్ చేశారు. రూ. 5 లక్షల కట్నం కోసం నిందితుడు ఈ దారుణానికి పాల్పడ్డాడని పోలీసులు తెలిపారు.

జమిలి ఎన్నికలపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చిందా?

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: జమిలి ఎన్నికలపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చిందా? మూడు నాలుగు నెలల ముందే ఈ అంశంపై పని ప్రారంభించిందా? రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఉత్త నాటకమేనా? అంటే అవుననే సమాధానం వస్తున్నది. కొన్ని నెలలుగా బీజేపీ సీనియర్లతోపాటు కమిటీ అధ్యక్షుడు, మాజీ రాష్ట్రపతి కదలికలను గమనిస్తే దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించాలని మోదీ సర్కారు ఎప్పుడో నిర్ణయించుకొన్నదని అర్థమవుతుంది. ఏదో చట్టబద్ధంగా, పద్ధతి ప్రకారం వ్యవహరిస్తున్నామని ప్రజలకు చెప్పేందుకే కమిటీ పేరుతో నాటకం మొదలుపెట్టిందని తెలుస్తున్నది.

మూడు నెలల ముందు నుంచే

జమిలి ఎన్నికలపై వారం క్రితం కేంద్రం చర్చకు తెరలేపింది. కానీ, దీనిపై అన్నిరకాల వ్యూహాలు సిద్ధం చేసుకొన్న తర్వాతే లీకులు ఇచ్చిందని పలు మీడియా రిపోర్టులు, పలువురు రాజకీయ విశ్లేషకుల మాటలనుబట్టి అర్థమవుతున్నది. జమిలి ఎన్నికలపై కమిటీ వేయబోతున్నట్టు, ఆ కమిటీకి రామ్‌నాథ్ కోవిందన్‌ను చైర్మన్‌గా నియమించబోతున్నట్టు ఆయనకు మూడు నెలల ముందే కేంద్రం సమాచారం ఇచ్చినట్టు తెలుస్తున్నది. అప్పటి నుంచి ఆయన పలు రాష్ట్రాల గవర్నర్లను కలువటం, ఆయనను పలువురు బీజేపీ, ఆరెస్సెస్ నేతలు కలిసిన విషయాన్ని జాతీయ మీడియా బయటపెట్టింది. అంటే కేంద్రం పక్కా ప్రణాళిక ప్రకారం అన్నీ సిద్ధం చేసుకొన్న తర్వాతే కమిటీ వేసిందని స్పష్టమవుతున్నది.

పూర్వరంగం సిద్ధం చేసిన కోవింద్

జమిలి ఎన్నికలపై వేసిన కమిటీ అధ్యక్షుడు రామ్‌నాథ్ కోవింద్.. ఈ అంశంపై ఇప్పటికే పూర్వరంగం సిద్ధం చేసినట్టు గత జూన్ నుంచి ఆయన కార్యకలాపాలను బట్టి తెలుస్తున్నది. జూన్ 9 నుంచి ఆయన పలు రాష్ట్రాల గవర్నర్లతో వరుసగా సమావేశమవుతూ వస్తున్నారు. ప్రస్తుతం అన్ని రాష్ట్రాల గవర్నర్లూ మోదీ సర్కారు నియమించినవారే. చాలా రాష్ట్రాల గవర్నర్లు కేంద్రానికి సామంతుల్లా వ్యవహరిస్తున్నారనే విమర్శలు కూడా ఎదుర్కొంటున్నారు. వీరిలో చాలామందిని కోవింద్ గత మూడు నెలల్లో కలువటం ఆసక్తి కలిగిస్తున్నది. ఆగస్టు 31న చివరగా బీజేపీ మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భాగవత్‌తో కోవింద్ సమావేశమయ్యారు. దీంతో బీజేపీ, ఆర్ఎస్ఎస్ జమిలి ఎన్నికలకు ఎప్పుడో ముహూర్తం ఖరారు చేశాయని, పరిస్థితులను పూర్తిగా బీజేపీకి అనుకూలంగా మార్చే పనిని రామ్‌నాథ్ కోవిందన్‌కు అప్పగించాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు. పూర్వరంగం మొత్తం సిద్ధమైన తర్వాతే కేంద్రం కమిటీ వేసిందని అనుమానిస్తున్నారు.

బీజేపీ రాష్ట్రాల్లో ప్రభుత్వాల రద్దు?

జమిలి ఎన్నికలపై వీలైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని రామ్‌నాథ్ కోవింద్ కమిటీకి కేంద్ర ప్రభుత్వం సూచించింది. అంటే.. మరో 15 రోజుల్లో నిర్వహించే పార్లమెంటు ప్రత్యేక సమావేశాలలోపే ఈ కమిటీ నివేదిక ఇచ్చినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. అదే జరిగితే జమిలి ఎన్నికలకు అవసరమైన రాజ్యాంగ సవరణ బిల్లులను కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో పెట్టే అవకాశం ఉన్నది. ఆ వెంటనే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అసెంబ్లీలను రద్దుచేయవచ్చని భావిస్తున్నారు. అలా ప్రతిపక్షాలపై ఒత్తిడి తెచ్చి ఇతర రాష్ట్రాల్లో కూడా అసెంబ్లీను రద్దు చేయించే ఎత్తుగడ బీజేపీ వేస్తున్నదని విశ్లేషిస్తున్నారు. అందుకే రాష్ట్రాల గవర్నర్లతో రామ్ నాథ్ కోవింద్ మూడు నెలలనుంచి వరుస భేటీలు నిర్వహించారని చెప్తున్నారు.

ఉదయనిధి ఏ ఉద్దేశంతో ఆ వ్యాఖ్యలు చేశారో ప్రధాని తెలుసుకొని మాట్లాడాలి

–షెడ్యూల్ కులాలు, తెగలు, మహిళలను కించపరిచే సనాతన సూత్రాల గురించి ఉదయనిధి కామెంట్

- స్పందించించిన తమిళనాడు సీఎం స్టాలిన్

చెన్నై సెప్టెంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్): సనాతన ధర్మాన్ని డెంగ్యూ, మలేరియాతో తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ పోల్చిన విషయం తెలిసిందే. ఆ కామెంట్లు దేశవ్యాప్తంగా చర్చకు దారితీసింది. అయితే సనాతన ధర్మం వ్యాఖ్యలపై గట్టిగా కౌంటర్ ఇవ్వాలని ప్రధాని మోదీ తన సహచరులకు సూచించారు. దీంతో మంత్రి ఉదయనిధి తండ్రి అయిన తమిళనాడు సీఎం స్టాలిన్ ఇవాళ స్పందించారు. ఓ భారీ లేఖను ఆయన రిలీజ్ చేశారు. సనాతన ధర్మంపై కొడుకు ఉదయనిధి చేసిన వ్యాఖ్యలపై ఆయన మొదటిసారి మౌనం వీడారు. ఉదయనిధి ఏ ఉద్దేశంతో ఆ వ్యాఖ్యలు చేశారో తెలియకుండా ప్రధాని మోదీ మాట్లాడడం అన్యాయమని సీఎం స్టాలిన్ తెలిపారు. షెడ్యూల్ కులాలు, తెగలు, మహిళలను కించపరిచే సనాతన సూత్రాల గురించి ఉదయనిధి కామెంట్ చేశారని, ఏ మతాన్ని కానీ, మతపరమైన మనోభావాలను దెబ్బతీసే ఉద్దేశంతో ఉదయనిధి మాట్లాడలేదని సీఎం స్టాలిన్ పేర్కొన్నారు. అణిచివేత సూత్రాలతో వెళ్తున్న వారిని బీజేపీ మద్దతుదారులు తట్టుకోలేక పోతున్నట్లు ఆయన విమర్శించారు. సనాతన ఆలోచనలతో ఉన్నవారిని తుదముట్టిం చాలని ఉదయనిధి పేర్కొన్నట్లు ప్రచా రం చేస్తున్నారని, కానీ తన కుమారుడు అలాంటి వ్యాఖ్యలు ఏమీచేయలేదని సీఎం స్టాలిన్ తెలిపారు. ఉదయనిధి వ్యాఖ్యలకు గట్టి కౌంటర్ ఇవ్వాలని తన మంత్రులకు ప్రధాని మోదీ ఆదేశాలు ఇచ్చినట్లు జాతీయ మీడియా ద్వారా తెలిసిందని, ఇది తనను నిరుత్సాహపరిచిందన్నారు. ఉదయనిధి చేసిన వ్యాఖ్యల గురించి సమగ్ర సమా చారాన్ని ప్రధాని మోదీ గ్రహించా లన్నారు. ఉదయనిధిపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, ఈ విషయాన్ని ప్రధాని మోదీ అర్థం చేసుకోవాలని సీఎం స్టాలిన్ తన లేఖలో కోరారు. ఒకే దేశం ఒకే ఎన్నిక.. ఓ రాజకీయ జిమ్మిక్కు అన్నారు. సనాతన ధర్మంలో ఉన్న అసమానతల్ని రూపుమాపే ధైర్యం బీజేపీకి లేదన్నారు.

కేంద్ర ప్రభుత్వ కార్యాయాల్లో ఐఫోన్లు వాడకంపై నిషేధం విదించిన చైనా

బీజింగ్ సెప్టెంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: కేంద్ర ప్రభుత్వ కార్యాయాల్లో యాపిల్ ఐఫోన్లు, ఇతర విదేశీ బ్రాండ్ డివైజ్‌ల వాడకంపై చైనా నిషేధం విధించింది. ఈ డివైజ్‌లను కార్యాలయాల్లో వాడకూ డదని, వాటిని కార్యాలయాలకు తీసుకురావద్దని ఉద్యోగులను ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వ కార్యాలయాల్లో ఐఫోన్ల వాడకాన్ని నిషేధిస్తూ ఉద్యోగులకు పంపిన ఉత్తర్వుల్లో ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. ఐఫోన్ 15 లాంఛ్ ఈవెంట్ మరికొద్ది వారాల్లో జరగనుండగా చైనా ప్రభుత్వ కార్యాలయాల్లో ఐఫోన్ల వాడకంపై నిషేధం విధించడం గమనార్హం. చైనా–అమెరికా మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న క్రమంలో చైనాలో పనిచేస్తున్న విదేశీ కంపెనీల్లోనూ ఈ పరిణామం గుబులు రేపుతోంది. యాపిల్‌తో పాటు నిషేధించిన ఇతర బ్రాండ్ల వివరాలు ఏంటనేది వెల్లడికాలేదని వాల్‌స్ట్రీట్ జర్నల్ పేర్కొంది. చైనాలో ప్రభుత్వ కార్యాలయాల్లో ఐఫోన్ల నిషేధంపై యాపిల్‌తో పాటు చైనా స్టేట్ కౌన్సిల్ ఇన్ఫర్మేషన్ ఆఫీస్ ఇప్పటివరకూ స్పందించలేదు. డేటా భద్రతపై ఇటీవల పలు చర్యలు చేపడుతున్న చైనా కంపెనీలకు నూతన నిబంధనలు, ప్రమాణాలను నిర్దేశిస్తోంది. అమెరికన్ టెక్ దిగ్గజాలకు చెక్ పెట్టేందుకు దేశీయ కంపెనీలను టెక్నాలజీలో స్వయం సమృద్ధి సాధించేలా ప్రోత్సహిస్తోంది.ః

ప్రజల ప్రాణాలు గాలిలో కలుస్తుంటే.. గాలికి తిరుగుతున్న మున్సిపల్ మంత్రి

–బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ విమర్శ

హైదరాబాద్ సెప్టెంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);హైదరాబాద్– పరిసర ప్రాంతాల్లో వరదనీటి ఇబ్బందులు తొలగించేందుకు ఎలాంటి చర్యలూ తీసుకోలేదని, అనేకమంది మృత్యువాత పడుతున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకూ కేసీఆర్ కుటుంబ సభ్యులే ఎక్కువకాలం పురపాలక శాఖకు ప్రాతినిధ్యం వహించారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. కానీ నిన్న నాలుగేళ్ల మిథున్ రెడ్డి మ్యాన్ హోల్‌లో పడి మరణించాడని, కొంతకాలం క్రితం మౌనిక అనే అమ్మాయి, 2021లో ఆనంద్ సాయి, మల్కాజిగిరిలో సుమేధ సంఘటనలు కూడా మనం ఇంకా మర్చిపోలేదని.... 80 ఏళ్ళ వృద్ధురాలు పాల కోసం వెళ్లి నీళ్ళపాలయ్యారని... ఇలా ఎన్నో సంఘటనలు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత చోటు చేసుకున్నాయని పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ప్రభాకర్ మీడియా సమావేశంలో మాట్లాడారు. మ్యాన్ హోల్ మరణాలు, కుంగుతున్న నాళాలు, కూలుతున్న భవనాలు, కాలుతున్న కంపెనీలు, కొట్టుకుపోతున్న చెరువు కట్టలు, కుక్కలా స్పైర విహారం లాంటి ఘటనలు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నిత్యకృత్యమైపోయాయని ప్రభాకర్ ఎద్దేవా చేశారు. ఇన్ని జరుగుతున్నా పురపాలక శాఖ మంత్రి ఎక్కడున్నారని నిలదీశారు. ఈ ఘటనలన్నింటికీ తండ్రీ కొడుకులు కేసిఆర్–కేటిఆర్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. మిషన్ కాకతీయ గురించి గొప్పగా చెబుతారని, కానీ ఈ తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో సుందరీకరణ చేసిన.. పూడిక తీసిన, ఆనకట్టు పదిలం చేసిన... పిల్లకాలువలు తవ్వించిన పని నగరంలో ఒక్కటైనా చూపాలని సవాల్ చేశారు. మిషన్ కాకతీయ ఓ మిథ్యగా మారిందన్నారు. వానలు పడొద్దని వేయర్ దండం పెట్టుకుంటారని, జరిగిన ఘటనలన్నీ వానదేవుడి వల్లేనని నెపం ఆయనపై వేసే పనిలో మున్సిపల్ మంత్రి ఉంటారని వ్యాఖ్యానించారు. భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై ముందస్తు ప్రణాళిక, దూరదృష్టి లేదని, పైగా హైదరాబాద్ అభివృద్ధికి 67 వేల కోట్లు ఖర్చు పెట్టామని చెప్పుకుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షం పడితే పడవ లేనిదే బైట అడుగు పెట్టలేని దుస్థితి నెలకొందన్నారు. కేవలం కమిషన్లు, కాంట్రాక్టుల కోసమే పనులు చేస్తున్నారు కానీ ప్రజల అవసరాలకోసం నిర్దిష్ట చర్యలు చేపట్టిన దాఖలాలు లేవన్నారు. కుత్బుల్లాపూర్, మియాపూర్, బేగంపేట్ తదితర ప్రాంతాల్లో మునుగుతున్న కాలనీలే మళ్ళీ, మళ్ళీ మునుగుతున్నా ఎలాంటి చర్యలూ లేవని ప్రభాకర్ పేర్కొన్నారు. చెరువులు ఆక్రమిస్తున్నది, అక్రమ కట్టడాలు ప్రోత్సహిస్తున్నది...భారీ స్థాయిల్లో అనుమతులు సంపాదిస్తున్నది బిఆర్ ఎస్ నేతలు, కార్పొరేటర్లు మాత్రమేనని ఆయన ఆరోపణలు చేశారు. రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో అత్యధిక ఆదాయం సమకూరుస్తోన్న హైదరాబాద్ నగర అభివృద్ధిపై ఏమాత్రం దృష్టి పెట్టడంలేదని, కేవలం జేబులు నింపుకోవడానికే పరిమితమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనిలేని మంత్రిని (కేటిఆర్) ఎంత త్వరగా తొలగిస్తే అంత మంచిదన్నారు. మంత్రి తన బాధ్యతలు విస్మరించి, గాలికి తిరుగుతున్నారని.. వీరికి బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే ఉన్నాయని ప్రభాకర్ హెచ్చరించారు.

శ్రీరాంపూర్ జిఎం కార్యాలయం ముందు నిరాహార దీక్ష

ఆదిలాబాద్, సెప్టెంబర్ 7:11వ వేజ్ బోర్డు 23నెలల ఏరియర్స్ మొత్తాన్ని ఒకే దఫా చెల్లించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య నిరాహార దీక్షలో కూర్చున్న వారికి పూలమాలలు వేసి దీక్షా శిబిరాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాటాడుతూ 11వ వేజ్ బోర్డు 23 నెలల ఎరియర్స్ మొత్తాన్ని ఒకే దఫా కోల్ ఇండియాలో చెల్లించటం జరిగిందని, కోల్ ఇండియా యాజమాన్యం గతంలో ఎన్నడూ లేనివిధంగా ఒకే దఫా చెల్లించారని, ప్రతిసారి సింగరేణిలో ఎరియర్స్ మొత్తాన్ని ఒకే దఫా చెల్లించేవారని, కానీ ఈసారి యాజమాన్యం ఏరియర్స్ చెల్లింపులో జాప్యం చేస్తుందని సింగరేణి యాజమాన్యం సంస్థలో డబ్బులు లేవని ఏరియర్స్ చెల్లింపులో జాప్యం చేస్తూ కార్మికులను ద్రోహం చేస్తున్నారని విమర్శించారు.

యాజమాన్యానికి చిత్తశుద్ధి ఉంటే తప్పుడు ప్రచారాలు మానేసి ఏరియర్స్ చెల్లింపులు ఒకేసారి చేయాలని డిమాండ్ చేశారు.

సంస్థ వేలకోట్ల లాభాల్లో ఉందని ప్రకటించిన యాజమాన్యం నేడు ఏరియర్స్ చెల్లింపుల కోసం బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తుందని, బ్యాంకు అప్పు ఇస్తే ఏరియర్స్ ఇచ్చే ఆలోచనలో ఉందని ఎద్దేవా చేశారు.

రాష్ట్ర ప్రభు త్వం సింగరేణికి 29వేల కోట్ల రూపా యల బకాయిలు ఉందని యాజమా న్యం వాటిని వెంటనే వసూలు చేయ కుండా బ్యాంకుల చుట్టూ తిరగవలసిన అవసరం ఏముందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే సింగరేణి కార్మికులకు వేజ్ బోర్డ్ ఏరియర్స్, లాభాల వాట చెల్లింపులో జాప్యం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం చిత్తశుద్ధితో కార్మికులకు రావలసిన ఏరియర్స్ మొత్తాన్ని ఒకే దఫా చెల్లించాలని లాభాలవాట 35% చెల్లించాలని డిమాండ్ చేశారు.

లేని పక్షంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా, సిపిఐ జిల్లా కార్యదర్శి రామదుగు లక్ష్మణ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల దాసు, బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు, బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొమురయ్య, సిపిఐ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య, రాజేశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, ఫిట్ కార్యదర్శులు ఏరియా కార్యదర్శి మారపల్లి సారయ్య, సంఘం సదానందం, మురళి చౌదరి, దాడి రాజయ్య, ఆకుల లక్ష్మణ్, రవీందర్, గునిగంటి సర్సింగ్ రావు, మోతె లచన్న, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అప్రోజ్ ఖాన్, డి.రవీందర్, ఏఐవైఎఫ్ నాయకులు రవి, సన్నీ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

హిమాచల్‌ప్రదేశ్ మరియు ఉత్తరాఖండ్‌ల రాష్ట్రాల్లో పారిశ్రామిక అభివృద్ధి పథకం,2017 కింద అదనపు నిధులకు క్యాబినెట్ ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7:గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ స్కీమ్ (ఐడీఎస్),2017 కింద హిమాచల్ ప్రదేశ్ మరియు ఉత్తరాఖండ్‌కు రూ.1164.53 కోట్లకు ఆమోదం తెలిపింది.

హిమాచల్‌ప్రదేశ్ మరియు ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు 23 ఏప్రిల్ 2018 నాటి నోటిఫికేషన్ నెం.2(2)/2018–ఎస్‌పిఎస్ ప్రకారం 2018లో భారత ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధి పథకం,2017ను ప్రకటించింది. ఈ పథకం కింద మొత్తం ఆర్థిక వ్యయం రూ.131.90 కోట్లు కేటాయించబడింది. ఈ కేటాయించిన ఫండ్ 2021–22 ఆర్థిక సంవత్సరంలో అయిపోయింది. అయితే 2028–2029 వరకు కట్టుబడి ఉన్న బాధ్యతలను నెరవేర్చేందుకుగాను అదనపు ఫండ్ అవసరం రూ.1164.53 కోట్లుగా ఉంది. ఈ అదనపు ఆర్థిక వ్యయం కేటాయింపు కోసం పారిశ్రామిక అభివృద్ధి పథకం, 2017 కింద క్యాబినెట్ ఆమోదం కోరబడింది.

ఈ రోజు జరిగిన క్యాబినెట్ సమావేశంలో హిమాచల్‌ప్రదేశ్ మరియు ఉత్తరాఖండ్‌లకు అదనపు నిధుల అవసరాల కోసం వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ, పరిశ్రమల ప్రోత్సాహక శాఖ మరియు పారిశ్రామిక అభివృద్ధి పథకం కోసం 2028–29 వరకు పథకం కింద కట్టుబడి ఉన్న బాధ్యతలను నెరవేర్చేందుకు సెంట్రల్ సెక్టార్ స్కీమ్ 2017 కోసం అంతర్గత వాణిజ్యం యొక్క ప్రతిపాదనను పరిశీలించి ఆమోదించింది. పై పథకం కింద అదనపు నిధుల ఆమోదం ప్రకారం పథకంలో ఈ కింద తెలిపిన ప్రోత్సాహకాలు ప్రయోజనం పొందుతాయి.

హిమాచల్ ప్రదేశ్ మరియు ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ఎక్కడైనా తయారీ మరియు సేవా రంగంలో గణనీయమైన విస్తరణపై అర్హత ఉన్న అన్ని కొత్త పారిశ్రామిక యూనిట్లు మరియు ఇప్పటికే ఉన్న పారిశ్రామిక యూనిట్లు పెట్టుబడిలో 30% క్రెడిట్ యాక్సెస్ కోసం సెంట్రల్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ ఇన్సెంటివ్ (సిసిఐఐఏసి) అందించబడుతుంది. రూ.5.00 కోట్ల గరిష్ట పరిమితితో ప్లాంట్ మరియు మెషినరీపై ఇది వర్తిస్తుంది.

హిమాచల్‌ప్రదేశ్ మరియు ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ఎక్కడైనా వాటి గణనీయమైన విస్తరణపై అర్హత ఉన్న అన్ని కొత్త పారిశ్రామిక యూనిట్లు మరియు ఇప్పటికే ఉన్న పారిశ్రామిక యూనిట్లు వాణిజ్య ఉత్పత్తి/ఆపరేషన్ ప్రారంభ తేదీ నుండి గరిష్టంగా 5 సంవత్సరాల వరకు భవనం మరియు ప్లాంట్ ఉ మెషినరీ యొక్క బీమాపై 100% బీమా ప్రీమియం రీయింబర్స్‌మెంట్‌కు అర్హులు.

హిమాచల్ ప్రదేశ్ ఉ ఉత్తరాఖండ్ రాష్ట్రానికి ఐడీఎస్, 2017 ఆర్థిక వ్యయం రూ.131.90 కోట్లు మాత్రమే. ఇది 2021–2022లో విడుదల చేయబడింది. ఇంకా, 2028–29 వరకు పథకం కింద అదనపు నిధుల అవసరాల ద్వారా కట్టుబడి ఉన్న బాధ్యతలను తీర్చడానికి ఈ పథకం కింద రూ.1164.53 కోట్ల అదనపు ఆర్థిక వ్యయాన్ని మంత్రివర్గం ఆమోదించింది.ఇది 774 నమోదిత యూనిట్ల ద్వారా దాదాపు 48వేల 607 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలను కల్పించగలదని అంచనా వేయబడింది.

కుమార్తె ప్రేమ వివాహం.. దగ్గరుండి జరిపించిన ఎమ్మెల్యే రాచమల్లు

అమరావతి, సెప్టెంబర్ 7:ప్రొద్దుటూరు : కడప జిల్లా ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కుమార్తె ప్రేమ వివాహం చేసుకున్నారు. ఎమ్మెల్యే కుమార్తె రాచమల్లు పల్లవి తను ప్రేమించిన పవన్ కుమార్ తో వివాహం జరిగింది. గురువారం ఎమ్మెల్యే రాచమల్లు దగ్గరుండి వివాహం జరిపించారు. మొదట సాంప్రదాయ బద్దంగా బొల్లవరం వెంకటేశ్వర స్వామి ఆలయంలో పెద్దల మద్య ప్రేమికులిద్దరూ వివాహం చేసుకున్నారు.

అనంతరం ప్రొద్దుటూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎమ్మెల్యే మ్యారేజ్ రిజిస్ట్రేషన్ చేయించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ? తనకు తన కుమార్తె ఇష్టా ఇష్టాలు ముఖ్యమని, కులాలు, మతాలు, ఆస్తులు, అంతస్తులు, హోదాలు తమకు పట్టింపు కాదన్నారు. తన కుమార్తె వల్లవిని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నానన్నారు.

నాభూమిని ఆక్రమించినవారిపై చర్యలుతీసుకోవాలి

– బీఆర్ఎస్ నేతల వ్యవసాయభూములపైకన్నేసిన కాంగ్రెస్ కార్యకర్త

– రఘునాధపాలెంమండలం,దొనబండలోనా3ఎకరాలభూమిని ఆక్రమించినకాంగ్రెస్ కార్యకర్త

– గత30ఏళ్ళుగా సాగుచేసుకుంటున్ననావ్యవసాయభూమిలోకి దౌర్జన్యంగాఆక్రమించినఘనుడు

– ఈఅంశంపైమంత్రిపువ్వాడఅజయ్ కుమార్ ని,జిల్లాకలెక్టర్,ఇతర అధికారులనుఆశ్రయిస్తా

– నాభూమినాకువచ్చేంతవరకు ఖమ్మంజిల్లాకేంద్రంలోన్యాయ పోరాటానికైనాసిద్ధం

– బీఆర్ఎస్ నేత యలమందలక్రిష్ణ

ఖమ్మం, సెప్టెంబర్ 7: (నేటినిజం ప్రతినిధి): గత 30 ఏళ్లుగా సాగుచేసుకుంటున్న నా వ్యవసాయ భూమిలో 3 ఎకరాల వ్యవసాయ భూమిని పోడు పట్టా భూమిగా అధికారుల అండదండలతో దొంగకాగితాలు సృష్టించుకోని నాపై దౌర్జన్యానికి పాల్పడుతూ చంపుతానని బెదిరిస్తున్న దొనబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్త మాళోత్ వేణుగోపాల్ పై చర్యలు తీసుకోని నా భూమిని ఫారెస్టు అధికారులతో రీసర్వే చేయించి నా భూమిని నాకు ఇప్పించాలని రఘునాధపాలెం మండలం, దొనబండ బీఆర్ఎస్ నేత యలమందల క్రిష్ణ విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లాలోని ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాధపాలెం మండలంలో గల దొనబండ గ్రామంలో సర్వేనెంబర్ 41,విస్తీర్ణం:3.13 గుంటలు గల నా భూమిని కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్త మాళోత్ వేణుగోపాల్ అక్రమంగా ఆక్రమించి నాపై నా కుటుంబ సభ్యులపై దౌర్జన్యానికి పాల్పడుతున్నాడని పేర్కొన్నారు. నా భూమి సుమారు 10 ఎకరాలు

వ్యవసాయ భూమిలో 2023 ఏప్రిల్ నెలలో ఫారెస్ట్ అధికారుల అండదండలతో అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మాళోత్ వేణుగోపాల్ నా భూమిని పోడు భూముల పట్టాలో తన పేరును ఎక్కించుకోని నాపై దౌర్జన్యానికి దిగుతూ నన్ను చంపుతానని బెది

ఆయుర్ వైద్య, సుప్రజ , వయోమిత్ర లకు సంబంధించి ఆయుష్ కార్యక్రమాలను బలోపేతం చేసేందుకు కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి పిలుపు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7:జాతీయ ఆయుష్ మిషన్ కు సంబంధించిన ప్రాంతీయ సమీక్షా సమావేశాన్ని కేంద్ర ఆయుష్, పోర్టులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ మంత్రి శ్రీ శర్వానంద్ సోనోవాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంటకేంద్ర ఆయుష్, మహిళా, శిశు అభివృద్ధి శాఖ సహాయమంత్రి డాక్టర్ ముంజపర మహేంద్ర భాయ్, తమిళనాడు ప్రభుత్వ ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి తిరు మా సుబ్రమణియన్, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిదినేష్ గుండూ రావు,కేంద్ర ఆయుష్ మంత్రిత్వశ్శాఖ కార్యదర్శి వైద్య రాజేష్ కొటెచా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు, కేంద్ర పాలిత ప్రాంతాలైన పుదుచ్చేరి, లక్షద్వీప్, ఆయుష్ మంత్రిత్వశాఖలకు చెందిన సీనియర్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సమావేశం సందర్భ:గా , సమావేశానికి హాజరైన వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రతినిధులు ఆయుష్ కార్యక్రమ స్థితిగతులు, ఈ కార్యక్రమ అమలులో పురోగతిపై సవివరమైన ప్రెజెంటేషన్ ఇచ్చారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ శర్వానంద్ సోనోవాల్, మన గొప్ప వారసత్వం, మన సంప్రదాయ వైద్యం, మానవులు మరింత మెరుగైన, సంతోషకరమైన జీవనం సాగించేందుకు కాలపరీక్షకు నిలబడిందని చెప్పారు. ఆధునిక వైద్యంతో పాటు, మనం ఆయుర్వేద, సిద్ధ, యునాని, యోగా, నేచురోపతి, సోవా రిగ్పు, లేదా హోమియోపతి వంటి గొప్ప చికిత్సా విధానాల నుంచి, పూర్తి స్థాయి ప్రయోజనం పొందాలని చెప్పారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ దార్శనికతో కూడిన నాయకత్వంలో మనం సంప్రదాయ వైద్య విధానాలను, ఆధునిక వైద్య విధానాలతో శాస్త్రీయంగా సమ్మిళితం చేస్తున్నామని అన్నారు.

ఆయుష్ వైద్య విధానం ప్రయోజనాలను ప్రముఖంగా ప్రస్తావిస్తూ మంత్రి, ఆయుష్ వైద్య విధానంలో ఆరోగ్యకరమైన జీవన విధానం సాధించే ఏర్పాటు ఉన్నదని, ఆయుష్ ద్వారా స్కూలు పిల్లలకు ఆయుర్వేదం ద్వారా మంచి జీవన విధానాన్ని అలవరచుకునేలా చేయవచ్చని అన్నారు. సుప్రజ, బాలింతలు, శిశు సంరక్షణకు ఆయుష్ కార్యక్రమమని, అలాగే వయోమిత్ర కార్యక్రమం ఆయుష్ ద్వారా వయోధికుల ఆరోగ్యాన్నికాపాడేదని చెప్పారు. ఆస్టియో అరిథ్రైటిస్, మస్కులో స్కెలిటల్ అనారోగ్యానికి చికిత్స, ఆయుష్ మొబైల్ మెడికల్ యూనిట్లు వంటివి ఆయుష్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నాయన్నారు.

ఆయుష్ మంత్రిత్వశఆఖ 12,500 ఆయుష్ హెల్త్, వెల్ నెస్ సెంటర్లను ఆయా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల మద్దతుతో నేషనల్ ఆయుష్ మిషన్ (ఎన్.ఎ.ఎం) కింద 2023-24లో కార్యరూపం దాల్చేట్టుచేసింది. దీని ప్రధాన ఉద్దేశం ఆయుష్ సూత్రాల ఆధారంగా సమగ్ర ,ఆరోగ్య సేవలు అందించడమని అన్నారు. దీనివల్ల ప్రజలు తమ జేబు నుంచి అనవసర ఖర్చు పెట్టే పరిస్థితిలేకుండా వ్యాధులను తగ్గించుకోవచ్చన్నారు. ఆయుష్ మంత్రిత్వశాఖ ఇప్పటివరకు దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, లక్షద్వీప్, పుదుచ్చేరి, తమిళనాడు, తెలంగాణా రాష్ట్రాలకు జాతీయ ఆయుష్ మిషన్ కింద 2014-15 నుంచి రూ 719.70 కోట్లరూపాయలు విడుదల చేసినట్టు తెలిపారు. ఈమంత్రిత్వశాఖ దక్షిణాది రాష్ట్రాలలో 17 సమీక్రుత ఆయుష్ ఆస్పత్రులకు కూడా మంత్రిత్వశాఖ మద్దతునిచ్చింది. ఇందులో ఆరు ఆస్పత్రులు ఇప్పటికే పనిచేస్తున్నట్టు అవి తెలిపాయి. 12,500 ఆయుష్ హెల్త్ వెల్ నెస్ సెంటర్లలో దక్షిణాది రాష్ట్రాలలో 2181 ఆయుష్ హెల్త్, వెల్ నెస్ కేంద్రాలకు మంత్రిత్వశాఖ మద్దతు నిచ్చింది. ఇందులో 1518 కేంద్రాలు ఇప్పటికే పనిచేస్తున్నాయి.

ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ ముంజపర మహేంద్రభాయ్, " ఈ కార్యక్రమం ఎంత అర్థవంతంగా ఫలితాలు సాధిస్తున్నదో మనం చూడాలి. మనం మన వ్యూహాలను , టెక్నిక్లను తగిన విధంగా రూపొందించుకుని వాటిని అమలు చేయాలి. మన పనితీరును ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవాలి. ఫలితాలను సరిచూసుకోవాలి. ఇలాంటి చర్చ మనకు ఒకరి మంచి విధానాలు మరొకరు అలవరచుకునేందుకు, మనమధ్య బలమైన అనుబంధాన్ని ఏర్పరచుకునేందుకు ఇది ఉపకరిస్తుంది" అని ఆయన అన్నారు.

2022-23 వరకు 315 ఆయుష్ ఆస్పత్రులు, 5,023 ఆయుష్ డిస్పెన్సరీలు మౌలిక సదుపాయాల స్థాయిపెంపునకు,ఇతర సదుపాయాలకు మద్దతునివ్వడం జరిగింది. 13 కొత్త ఆయుష్ విద్యాసంస్థలకు 77 అండర్ గ్రాడ్యుయేట్, 35 పోస్ట్ గ్రాడ్యుయేట్ ఆయుష్ విద్యాసంస్థల మౌలికసదుపాయాలు, గ్రంథాలయం, ఇతరఅంశాల విషయంలో స్థాయిపెంపునకు మద్దతునివ్వడం జరిగింది.

నేషనల్ ఆయుష్ మిషన్ కింద, దక్షిణాది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో సహా రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలలో ఆయుష్ సదుపాయాలకు మద్దతు నివ్వడంతోపాటు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆస్పత్రులలో ఆయుష్ కేంద్రాల ఏర్పాటు తో, సమీక్రుత ఆయుష్ ఆస్పత్రుల, కొత్త ఆయుష్ కేంద్రాలు, ఆయుష్, వెల్ నెస్ కేంద్రాల స్థాయిపెంపు, ప్రస్తుత డిస్పెన్సరీలు, సబ్ సెంటర్ల స్థాయి పెంపు, యుజి, పిజి ఆయుష్ విద్యాసంస్థల స్థాయి పెంపు చర్యలకు మద్దతు నివ్వడం జరిగింది. దీనివల్ల ప్రజలు ఆయుష్ హెల్త్ కేర్ సెంటర్ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవడానికి వీలుకలుగుతుంది.

నేషనల్ ఆయుష్ మిషన్ సదుపాయాలను మెరుగు పరచడం, వ్యవస్థలను బలోపేతం చేయడం ద్వారా దేశ వ్యాప్తంగా ఆయుష్ హెల్త్ కేర్ సేవలు మరింత మెరుగుగా అందించడం ఎన్.ఎ.ఎం లక్ష్యం.దీని ద్వారా ప్రజలు తమకు తోచిన ఆరోగ్య సేవలను ఎంచుకోవచ్చు. ఎన్.ఎ.ఎం కింద మంత్రిత్వశాఖ, కర్ణాటకలో 02 కొత్త ఆయుష్ విద్యా సంస్థలకు, ఆంధ్రప్రదేశ్ లో 1, తమిళనాడులో 01 విద్యాసంస్థకు మద్దతు నిచ్చింది. కర్ణాటకలోని రెండు ఆయుష్ విద్యా సంస్థలు పనిచేస్తున్నాయి. 2022-23 సంవత్సరం వరకు 137 సమీక్రుత ఆయుష్ ఆస్పత్రులకు మద్దతు నివ్వడం జరిగింది. ఇందులో 37 పనిచేస్తుండగా, 86 నిర్మాణంలో ఉన్నాయి. మరో 14 ఆయుష్ ఆస్పత్రులు వివిధదశలలో ఉన్నాయి. ఆయుష్ వైద్య విధానం ద్వారా 2022లో ఎ.హెచ్.డబ్ల్యుసి కింద 8.42 కోట్ల మందికిపైగా ప్రజలు ప్రయోజనం పొందారు.

మసూర్ (పప్పు) స్టాక్ బహిర్గతం తప్పనిసరి అని, తక్షణం ఇది అమలులోకి వస్తుందని అడ్వైజరీ జారీ చేసిన కేంద్రం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7:భారత ప్రభుత్వం వినియోగదారుల వ్యవహారాల శాఖ, మసూర్ (పప్పు) తప్పనిసరిగా స్టాక్ బహిర్గతం కోసం తక్షణం అమలులోకి వచ్చేలా ఒక అడ్వైజరీ జారీ చేసింది. ప్రతి శుక్రవారం డిపార్ట్మెంట్ నిర్వహించే స్టాక్ డిస్క్లోజర్ పోర్టల్ (ఫ్టబిబిజూబ://టఇ.జీతినిటనీలివఎ.నితిఇ.తిని/జూబజూ)లో వాటాదారులందరూ తమ మసూర్ స్టాక్‌ను తప్పనిసరిగా బహిర్గతం చేయాలి. ఏదైనా బహిర్గతం చేయని స్టాక్ కొనుగోలు చేస్తే, అది హోర్డింగ్‌గా పరిగాయినిస్తారు, ఈసీ చట్టం ప్రకారం తగిన చర్య చేపడతారు.

వినియోగదారుల వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ రోహిత్ కుమార్ సింగ్, వారం వారీ ధరల సమీక్షా సమావేశంలో పప్పు బఫర్ సేకరణను విస్తృతంగా నిర్వహించాలని శాఖను ఆదేశించారు. ఎంఎస్పి ధరలకు అందుబాటులో ఉన్న స్టాక్‌లను సేకరించడం దీని లక్ష్యం. కార్టలైజేషన్ సూచనల మధ్య కొంతమంది సరఫరాదారుల నుండి అధిక బిడ్‌లు అందిన కారణంగా దిగుమతి చేసుకున్న పప్పులను కొనుగోలు చేయడానికి నాఫెడ్, ఎన్సిసిఎఫ్ టెండర్‌లను నిలిపివేయవలసి వచ్చిన సమయంలో ఇది జరిగింది.

కెనడా నుండి కాయధాన్యాల దిగుమతి, ఆఫ్రికన్ దేశాల నుండి కంది దిగుమతులు పెరుగుతున్న సమయంలో, కొంతమంది, వినియోగదారులు, దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా మార్కెట్‌ను తారుమారు చేయడానికి ప్రయత్నిస్తున్నారని వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి పేర్కొన్నారు. ప్రభుత్వం పరిణామాలను చాలా నిశితంగా పరిశీలిస్తోంది. పండుగ సీజన్‌లో అన్ని పప్పులు సరసమైన ధరలకు లభ్యమయ్యేలా స్టాక్‌ను మార్కెట్‌లోకి విడుదల చేయడానికి కఠినమైన చర్యలను ప్రారంభిస్తుంది.

వినియోగదారులతో పాటు రైతుల ప్రయోజనాలను న్యాయబద్ధంగా సమతుల్యం చేయడం చాలా ముఖ్యమైనదని, భారతీయ వినియోగదారుల, రైతుల ప్రయోజనాలను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి శాఖ వెనుకాడదని ఆయన అన్నారు.

గులాబీ గూటిలో భారీ చేరికలు.. ఆహ్వానించిన ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు

కరీంనగర్, సెప్టెంబర్ 7:కోరుట్ల గులాబీ పార్టీలో చేరికల పరంపర ప్రతినిత్యం కొనసాగుతోంది.. ప్రతినిత్యం నియోజకవర్గంలోని ప్రతిపక్ష పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో భారత రాష్ట్ర సమితిలో చేరుతున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి గులాబీ పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారు.

గురువారం మల్లాపూర్ మండలం చిట్టాపూర్, సంగెం గ్రామాలకు చెందిన దాదాపు 300మంది ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరగా, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల బీఆర్ఎస్ అభ్యర్థి డా.సంజయ్ లు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేస్తూ నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని, రాబోయే రోజుల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో నియోజకవర్గం అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఏ సమస్య వచ్చినా 24గంటల పాటు అందుబాటులో ఉండి సేవలందిస్తామన్నారు.

'భారత్ డ్రోన్ శక్తి 2023' పోటీలను 'డ్రోన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా'తో కలిసి నిర్వహిస్తున్న భారత వైమానిక దళం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7:పౌర, రక్షణ రంగాల్లో సామర్థ్యాన్ని పెంచడం, సమస్యలను తగ్గించడం ద్వారా డ్రోన్ సాంకేతికత విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది. భారతదేశంలో డ్రోన్‌ల వినియోగం అటు సాయుధ దళాల్లో, ఇటు పౌర రంగాల్లో పెరుగుతోంది. నిఘా కార్యకలాపాల కోసం, భారత వైమానిక దళం రిమోట్‌తో నడిపించే డ్రోన్లను విస్తృతంగా ఉపయోగిస్తోంది. మన దేశంలో అభివృద్ధి చెందుతున్న డ్రోన్ రూపకల్పన ద అభివృద్ధి సామర్థ్యాలపై తనకున్న విశ్వాసాన్ని మెహర్ బాబా స్వార్మ్ డ్రోన్ పోటీల వంటి కార్యక్రమాల ద్వారా చాటుతోంది, స్వదేశీ సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడానికి ప్రయత్నిస్తోంది. ఈ పోటీల తదుపరి దశ ప్రస్తుతం జరుగుతోంది.

మానవ రహిత డ్రోన్లను ఉపయోగించడంలో తనకున్న అనుభవాన్ని చాటడానికి, 'భారత్ డ్రోన్ శక్తి 2023'ను 'డ్రోన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా'తో కలిసి ఐఏఎఫ్ నిర్వహిస్తోంది. ఈ నెల 25 ద 26 తేదీల్లో, హిందాన్‌లోని (ఘజియాబాద్) ఐఏఎఫ్ వైమానిక స్థావరంలో ఈ కార్యక్రమం జరుగుతుంది. అక్కడ, భారతీయ డ్రోన్ పరిశ్రమ వైమానిక ప్రదర్శనలు ఇస్తుంది.

'భారత్ డ్రోన్ శక్తి 2023'లో సర్వే డ్రోన్‌లు, వ్యవసాయ డ్రోన్‌లు, అగ్నిమాపక డ్రోన్‌లు, వ్యూహాత్మక నిఘా డ్రోన్‌లు, ఎక్కువ బరువును మోసే లాజిస్టిక్స్ డ్రోన్‌లు, డ్రోన్ సమూహాలు, కౌంటర్-డ్రోన్ పరిష్కారాలను ప్రదర్శిస్తారు. 75కు పైగా డ్రోన్ అంకుర సంస్థలు, కార్పొరేట్ సంస్థలు ఈ కార్యక్రమంలో పాల్గొంటాయి.

కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ ద ప్రైవేట్ పరిశ్రమలు, సాయుధ బలగాలు, పారామిలిటరీ బలగాలు, మిత్ర దేశాల ప్రతినిధులు, మేధావులు, విద్యార్థులు, ఔత్సాహికులు సహా దాదాపు 5,000 మంది ఈ కార్యక్రమానికి హాజరవుతారని అంచనా. 2030 నాటికి ప్రపంచ డ్రోన్ కేంద్రంగా మారాలన్న భారతదేశ నిబద్ధతకు 'భారత్ డ్రోన్ శక్తి 2023' నిదర్శనంగా నిలుస్తుంది.

జోడో యాత్రకు ఏడాది పూర్తి.. ఆమనగల్లులో కాంగ్రెస్ భారీ ర్యాలీ

రంగారెడ్డి, సెప్టెంబర్ 7:కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో చేపట్టిన భారత్ జోడో యాత్రకు ఏడాది పూర్తయిన సందర్భంగా కల్వకుర్తి కాంగ్రెస్ నేత సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నేతృత్వంలో ఆమనగల్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంగ్లీ రాములు, పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్యల ఆధ్వర్యంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలు తండాలతో పాటు ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులకు చెందిన కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, రేవంత్ రెడ్డిలకు అనుకూలంగా నినాదాలు చేస్తూ ఆమనగల్లు పట్టణంలోని జాతీయ రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నేత, ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ.. భారతదేశంలో కుల మతాలకు అతీతంగా ప్రజలందరినీ ఒక్కతాటిపైకి తీసుకొచ్చేందుకు రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కన్యాకుమారి వరకు చేపట్టిన భారత్ జోడో యాత్ర విజయవంతమై దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ను ప్రజలకు మరింతదగ్గర చేసిందన్నారు.

రాబోవు ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని ఆదరించి తెలంగాణతో పాటు కేంద్రంలో అధికారంలోకి తేవడం ఖాయమని ఉద్ఘాటించారు. కాగా సుంకిరెడ్డి రాకతో కల్వకుర్తిలో కాంగ్రెస్ కు పూర్వవైభవం చేకూరి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నియంత విధానాలను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ కు చేరువవుతున్నారని సుంకిరెడ్డి ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రచ్చ శ్రీరాములు, పులికంటి మైసయ్య, ఎంగలి ప్రసాద్, పోలెపల్లి శ్రీనివాస్ రెడ్డి , ఖాదర్, అలీమ్, రాజు, ఖలీమ్, వస్పుల శ్రీకాంత్, బొబ్బిలి, రాఘవేందర్, కరీమ్, తదితరులు పాల్గొన్నారు.

పంటపొలాల్లో నీరు నిలవడంతో రైతులు చర్యలు చేపట్టాలి.. వ్యవసాయాధికారిణి జ్యోతి

హైదరాబాద్, సెప్టెంబర్ 7:ప్రస్తుతం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పత్తి పంటలో ఎండు తెగులు అనేది పొలంలో నీరు అగిపోవడం వల్ల తేమ శాతం ఎక్కువగా ఉండడం వల్ల ఈ తెగులు వ్యాపిస్తుందని వికారాబాద్ మండల వ్యవసాయాధికారిణి జ్యోతి తెలిపారు.

ఎండు తెగులు నివారణ చర్యల కోసం ఈ ఎండు తెగులును పొలంలో గమనించినట్లయితే కాపర్ సల్ఫేట్ 47.15% మంకోజెబ్ 30% లిటణ అనే మందును లేదా కాపర్ ఆక్సీ క్లోరైడ్ అనే మందును లీటరు నీటికి 3 గ్రాముల చొప్పున వారానికి రెండు సార్లు మొక్క వేర్ల దగ్గర బాగా ఇంకెలా పిచికారీ చేసుకున్నట్లయితే ఈ తెగులు ఉధ్రుతిని పూర్తిగా తగ్గించవచ్చన్నారు. వారం రోజుల తరువాత ఫార్ములా 4 లేదా 19:19:19 లీటరు నీటికి 2.5గ్రాములు పిచికారి చేసుకోవాలని సూచించారు.

ముక్తేశ్వరరావును పరామర్శించిన పరికపల్లి

- ఆర్థికసాయం అందజేత

ఖమ్మం, సెప్టెంబర్ 7: (నేటినిజం ప్రతినిధి): కొనిజర్లమండలం పెద్దమునగా లగ్రామంలో అనారోగ్యంతో బాధపడు తున్న జిడుగు ముక్తేశ్వర రావును పరామర్శించిన కొణిజర్ల మండల కాంగ్రెస్ నాయకులు పెద్దమునగాల అందజేశారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు తలారి ప్రేమ్ చంద్, మరికంటి

గ్రామసర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్ ఈ సంధర్భంగా ఆయన మాట్లాడు తూ...ఆధైర్యపడోద్దని అండగా ఉంటా మని హామీనిచ్చి కొంత ఆర్థిక సాయం ఎల్లయ్య, కంచు బీరయ్య, సోలా శ్రీను, వీరబాబు, పాపగంటి చిన్నబాబు, ఉటుకూరు రంజిత్ తదితరులు ఉన్నారు.

ఫెవిపిరావిర్ వినియోగం తో నీలి రంగులోకి మారిన పసికందు కళ్లు

న్యూ డిల్లీ సెప్టెంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);కరోనా వైరస్‌కు చికిత్స తీసుకున్న ఓ పసికందు కళ్లు అసాధారణ రీతిలో ముదురు నీలి రంగులోకి మారాయి. ఈ ఘటన థాయ్‌లాండ్ లో వెలుగులోకి వచ్చింది. మెడికల్ జర్నల్ ఫ్రాంటియర్స్ ఇన్ పీడియాట్రిక్స్ ప్రకారం..ఆరు నెలల పసికందుకు జ్వరం, దగ్గు రావడంతో తల్లిదండ్రులు వైద్యులను సంప్రదించారు. దీంతో ఆ చిన్నారికి కొవిడ్ టెస్ట్ చేయగా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. దీంతో పసికందుకు మూడు రోజుల పాటు ఫెవిపిరావిర్‌తో చికిత్స అందించారు. ఆ ఔషధం వాడిన తర్వాత చిన్నారి ఆరోగ్యం మెరుగైంది. అయితే, ఆ మందు వాడిన 18 గంటల తర్వాత చిన్నారి కళ్ల రంగులో మార్పు కనిపించింది. చిన్నారి కళ్లు ముదురు గోధుమ రంగు నుంచి ప్రకాశవంతమైన నీలి రంగులోకి మారాయి. దీంతో ఆ చిన్నారి తల్లిదండ్రులు వెంటనే వైద్యులను సంప్రదించారు. చిన్నారిని పరీక్షించిన వైద్యులు ఫెవిపిరావిర్ మందు వినియోగం తక్షణమే నిలిపివేయమని సూచించారు. ఆ తర్వాత ఐదు రోజులకు పసికందు కళ్లు సాధారణ స్థితికి చేరుకున్నాయి.'కళ్లు మినహా చర్మం, గోళ్లు, నోరు, ముక్కు వంటి ప్రాంతాల్లో ఎటువంటి రంగు మార్పు కనిపించలేదు. ఫెవిపిరావిర్ వినియోగం మొదలెట్టిన మూడో రోజుకు శిశువు ఆరోగ్యం మెరుగుపడింది. అయితే, కళ్ల రంగు మార్పు కారణంగా ఆ మందు వాడొద్దని వైద్యులు సూచించారు. మందు నిలిపివేసిన ఐదో రోజుకు కళ్లు మళ్లీ సాధారణ స్థితికి వచ్చాయి' అని జర్నల్‌లో శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.కాగా, చిన్నారులకు కొవిడ్ ట్రీట్‌మెంట్‌గా ఫెవిపిరావిర్‌ను థాయ్‌ల్యాండ్ ప్రభుత్వం 2022లో అనుమతించింది. ఓ మోస్తరు వ్యాధి లక్షణాలు ఉన్న వారికి ఈ మందు వాడాలని సూచించింది.

ఐచర్ వ్యాన్ ఢీకొని తండ్రి, కొడుకుల మృతి

హైదరాబాద్, సెప్టెంబర్ 7: శ్రీ కృష్ణాష్టమి పండగ రోజు విషాదం నెలకొంది. మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కలమడుగు గ్రామంలో రోడ్డు పక్కన కూర్చున్న తండ్రి, కొడుకులను గురువారం మధ్యాహ్నం ఐచర్ వ్యాన్ ఢీకొనగా, ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. మృతులు మెదక్ జిల్లా అనంతారం మండలం అంతరం గ్రామానికి చెందిన జోగు సాయికుమార్ (36), కుమారుడు జోగు లక్ష్మన్ (8), భార్యతో అంతరం వెళ్లడానికి అక్కడ బస్సు కోసం వేచి ఉన్న ఇద్దరిని లోడుతో ఉన్న ఐచర్ వ్యాన్ ఢీకొనగా తండ్రి, కొడుకు అక్కడికక్కడే చనిపోయారు.భార్య ప్రమాదంకు ముందు త్రాగునీటి కోసం పక్కనే ఉన్న బోరువెల్ వద్దకు వెళ్లగా బ్రతికి బయటపడింది. ఐచర్ వ్యాన్ డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా వాహనాన్ని నడపడం వల్ల ఆ ఇద్దరిని ఢీకొని పక్కనే మినీ ట్రాన్స్ఫార్మర్ తో ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొనగా తండ్రి, కొడుకు అక్కడికక్కడే చనిపోగా, స్తంభంతో ట్రాన్స్ ఫార్మర్ ఇరిగి కింద పడిపోయింది. సంఘటన స్థలంలో భర్త, కొడుకు మృతదేహాలపై భార్య పడి కన్నీరు మున్నీరుగా విలపించారు. స్థానిక ఎస్సై సతీష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఇండియా పేరు మార్పుపై స్పందించిన ఐక్యరాజ్య సమితి..

న్యూ డిల్లీ సెప్టెంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఇండియా పేరు మార్పుపై ఐక్యరాజ్య సమితి స్పందించింది. ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేసింది. పేర్ల మార్పుపై దేశాల నుంచి వచ్చిన అభ్యర్థనలను స్వీకరించి పరిగణనలోకి తీసుకుంటామని తెలిపింది.ఈ సందర్భంగా గతేడాది టర్కీ తన పేరును 'తుర్కియే'గా మార్చుకున్న విషయాన్ని ఐరాస ఉదహరించింది. ఈ మేరకు ఐక్యరాజ్యసమితి అధికార ప్రతినిధి ఫర్హాన్ హక్ మాట్లాడుతూ.. తుర్కియే విషయంలో ఆ దేశ ప్రభుత్వం తమకు అందించిన అధికారిక అభ్యర్థనను స్వీకరించి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అదేవిధంగా ఏ దేశమైనా ఇలాంటి అభ్యర్థనలు పంపిస్తే వాటిని మేం పరిగణనలోకి తీసుకుంటాం అని స్పష్టం చేశారు.కేంద్ర ప్రభుత్వం త్వరలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల నిర్వహణకు సిద్ధమైన వేళ.. ఇండియా పేరును భారత్‌గా మారుస్తారన్న ప్రచారం జరుగుతోంది. సెప్టెంబర్ 18 నుంచి 22 వరకు ఐదు రోజుల పాటు జరిగే ఈ సమావేశాల్లో నరేంద్ర మోదీ సర్కార్ ఇండియా పేరును మార్చే ప్రతిపాదనను సభ్యుల ముందుంచనుందని తెలుస్తోంది. రాజ్యాంగ సవరణ ద్వారా ఇండియా పేరును భారత్ గా మార్చే ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం చేపడుతోందని.. ఇండియా పేరు మార్చుతూ సభలో తాజా తీర్మానం ఆమోదించేందుకు మోదీ సర్కార్ పావులు కదుపుతోందని వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రపతి భవన్ నుంచి జీ20 ప్రతినిధులకు అధికారిక సమాచారంలో ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా స్థానంలో ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని రాసిఉండటం పేరు మార్పు ప్రతిపాదనకు బలం చేకూరుస్తోంది. ఇండియా పేరు మార్పు అంశం ప్రస్తుతం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. ఈనెల 9-10 తేదీల్లో ఢిల్లీలో జరగబోయే జీ20 సదస్సు సందర్భంగా ఏర్పాటు చేసిన విందు ఆహ్వాన పత్రికల్లో 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా' కు బదులుగా 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని ఉండటంతో ఈ అంశం కాస్తా తెరపైకి వచ్చింది. దీనిపై విపక్షాలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు.

పర్యావరణ ప్రతికూల ప్రభావాన్ని తగ్గించే విషయమై భారత నిబద్ధతను పునరుద్ఘాటించిన శ్రీ భూపేందర్ యాదవ్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7:కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్ 2023 సెప్టెంబర్ 04న రసాయనాలు మరియు సుస్థిరతపై 2వ బెర్లిన్ ఫోరమ్‌లో సమావేశమైన వర్చువల్ 'హై లెవల్ డైలాగ్ ఆన్ హ్యూమన్ హెల్త్ అండ్ ఎన్విరాన్‌మెంట్'లో పాల్గొన్నారు. రసాయనాలు మరియు సుస్థిరతపై బెర్లిన్ ఫోరమ్ - కాలుష్య రహిత గ్రహం వైపు కేవలం పరివర్తన సదస్సులో పాల్గొన్నారు. ఈ సమస్యపై ఉమ్మడి అవగాహనను ఏర్పరచుకోవడానికి, రసాయనాలు మరియు వ్యర్థాల నిర్వహణకు సంబంధించి కీలక అంతర్జాతీయ అంశాలు మరియు ప్రాధాన్యతలపై ఉన్నత స్థాయి రాజకీయ మార్గదర్శకత్వ చర్యలు మరింతగా ఊపందుకునేలా చూసేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. కెమికల్స్ మేనేజ్‌మెంట్‌పై అంతర్జాతీయ సమావేశం (ఐసీసీఎం5) యొక్క రాబోయే 5వ సమావేశంలో 'ఎస్.ఎ.ఐ.సి.ఎం బియాండ్ 2020' యొక్క ఉన్నత స్థాయి ఆశయాన్ని పొందడం, మద్దతు పొందడం కూడా దీని లక్ష్యం. కార్యక్రమంలో శ్రీ యాదవ్ మాట్లాడుతూ, రసాయనాల తయారీ రంగం యొక్క ప్రాముఖ్యతను, ముఖ్యంగా భారతదేశంలో మరియు అనేక దేశాలు ఎదుర్కొంటున్న సామర్థ్య పరిమితుల కారణంగా వాటి ప్రతికూల ప్రభావాల యొక్క సంభావ్య పరిణామాలను ఈ సందర్భంగా ప్రధానంగా ప్రస్తావించారు. బహుళ పక్ష పర్యావరణ ఒప్పందాల లక్ష్యాల నెరవేర్పుకు అందించిన సహకారాన్

మ్యాచ్ ఫిక్సింగ్ కేసులో స్వయంగా లొంగిపోయిన మాజీ క్రికెటర్ సేనానాయకే

న్యూ ఢిల్లీ సెప్టెంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);మ్యాచ్ ఫిక్సింగ్ కేసులో శ్రీలంక మాజీ క్రికెటర్ సచిత్ర సేనానాయకే (38) పోలీసుల ముందు స్వయంగా లొంగిపోయాడు. అతడు 2020లో లంక ప్రీమియర్ లీగ్ సమయంలో మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో మ్యాచ్ ఫిక్సింగ్‌కు సంబంధించి ఇద్దరు ఆటగాళ్లను సేనానాయకే ఫోన్ ద్వారా సంప్రదించినట్లు పలు నివేదికల ద్వారా బహిర్గతమైంది. సేనానాయకేపై క్రిమినల్ ప్రొసీడింగ్స్ ప్రారంభించాలని శ్రీలంక క్రీడాశాఖ స్పెషల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్‌ను అటార్నీ జనరల్ కోరారు. దీంతో సేనానాయకే విదేశాలకు వెళ్లకుండా కోలంబో స్థానిక కోర్టు ట్రావెల్ బ్యాన్ విధించింది.అయితే తనపై వచ్చిన ఆరోపణలను సచిత్ర సేనానాయకే ఖండించాడు. తనతో పాటు తన కుటుంబం పరువు తీయడానికి ఎవరో సృష్టించిన వదంతులు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశాడు. అయితే తనకు నోటీసులు రావడంతోనే పోలీసుల ముందు లొంగిపోయినట్లు వివరించాడు. కాగా అంతర్జాతీయ కెరీర్‌తో పాటు దేశవాళీ టోర్నీల్లోనూ సేనానాయకే నిలకడగా రాణించాడు. 112 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడి 567 వికెట్లు పడగొట్టాడు. 2012 నుంచి 2016 వరకు అంతర్జాతీయ క్రికెట్ ఆడాడు. ఒక టెస్టు, 49 వన్డేలు, 24 టీ20 మ్యాచ్‌లు ఆడి తన సత్తా నిరూపించుకున్నాడు. వన్డేల్లో 53 వికెట్లు, టీ20ల్లో 25 వికెట్లు తీసుకున్నాడు. 2016లో టీ20 ప్రపంచకప్ గెలుచుకున్న జట్టులోనూ సేనానాయకే ఉన్నాడు. మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు రావడంతో సెలక్టర్లు సేనానాయకేను పరిగణనలోకి తీసుకోవడం లేదు.

ఇప్పుడు డిడి స్పోర్ట్స్ హెచ్‌డి అయిన డిడి స్పోర్ట్స్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7:డిడి స్పోర్ట్స్ ఛానెల్ ఇప్పుడు డిడి స్పోర్ట్స్ హెచ్‌డి అయింది. దేశంలోని ప్రభుత్వ ప్రసార సంస్థ అయిన ప్రసార భారతి, డిడి స్పోర్ట్స్ హెచ్‌డి ఛానెల్‌తో తన ఛానెళ్ల గుచ్ఛంలో మరొక హైడెఫినిషన్ ఛానెల్‌ను జోడించింది. డిడి స్పోర్ట్స్ హెచ్ డి అన్నది ప్రస్తుతం జరుగుతున్న ఏషియా కప్ క్రికెట్ మ్యాచ్‌ల ప్రసారాలతో ప్రారంభమవుతోంది. ఇది దేశవ్యాప్తంగా ఉన్న క్రీడా ప్రేమికుల దీర్ఘకాలిక డిమాండ్‌ను నెరవేర్చడమే కాక మారుతున్న కాలానికి అనుగుణంగా మొత్తం డిడి నెట్‌వర్క్‌ను తీర్చిదిద్ది, సహేతుకం చేయాలన్న లక్ష్యం దిశగా ఒక నిర్ణయాత్మక అడుగు.

ఇప్పుడు క్రీడా ప్రేమికులకు డిడి స్పోర్ట్స్ హెచ్ డి అన్నది ప్రధాన ఎంపిక అవుతుంది. వారు హైడెఫిని షన్ ట్రాన్‌సమిషన్‌లో ప్రధాన అంతర్జాతీయ క్రీడా కార్యక్రమాల ప్రసారాలను చూడగలుగుతారు. రాబోయే నెలల్లో డిడి స్పోర్ట్స్ మరింత స్థిరమైన, బలమైన ప్రచార ప్రణాళికతో, మరింత తాజా కంటెంట్‌తో (విషయాంశాలు) ముందుకు రావాలని భావిస్తోంది.

ఇటీవలి నెలల్లో విషయాంశాలను ప్రెజెంట్ చేయడంపరంగా అనేక వినూత్న, తాజా పద్ధతులను డిడి స్పోర్ట్స్ ప్రారంభించింది. ఇటీవలే ముగిసిన భారత్ వెర్సెస్ వెస్ట్ ఇండీస్ అంతర్జాతీయ క్రికెట్ సిరీస్ లో దూరదర్శన్ నెట్‌వర్క్ హిందీ, ఇంగ్లీషు కామెంటరీ మాత్రమే కాకుండా తమిళ, కన్నడ, బంగ్లా, తెలుగు, భోజపూరీ భాషలలో వార్తా వ్యాఖ్యానాన్ని అందించింది. ఛానెల్‌కు తాజా కంటెంట్‌ను తెచ్చేందుకు ఎన్‌బిఎ, పిజిటిఎ సహా ప్రముఖ క్రీడా సంస్థలతో ఒప్పందం చేసుకుంది.

రాబోయే నెలల్లో అనేక విషయాంశాల సమన్విత భాగస్వామ్యాలు వరుసలో ఉన్నాయి. ఇవి క్రీడా రంగంలో ప్రముఖ ఛానెళ్లలో ఒకదానిగా డిడి స్పోర్ట్స్ స్థానాన్ని నిలబెడతాయి.

డిడిస్పోర్ట్స్‌ను 18 మార్చి 1998 లో ప్రారంభించారు. మొదట్లో అది రోజుకు ఆరు గంటల పాటు క్రీడా కార్యక్రమాలను ప్రసారం చేస్తుండేది, తర్వాత 1999లో దానిని 12 గంటలకు పెంచారు. జనవరి 1జూన్ 2000 నుంచి డిడి స్పోర్ట్స్ ఇరవై నాలుగు గంటల శాటిలైట్ ఛానెల్ అయింది. డిడి స్పోర్ట్స్ హెచ్‌డిని ఇప్పుడు ప్రారంభించాలన్న నిర్ణయంతో, ఈ ఛానెల్ ప్రధాన అంతర్జాతీయ క్రీడలే కాకుండా క్షేత్రస్థాయిలో పరివర్తిత కార్యక్రమమైన ఖేలో ఇండియా క్రీడలు, శీతాకాల క్రీడలు, దివ్యాంగుల కోసం క్రీడలు సహా పలు కార్యక్రమాలకు ఏకైక గమ్యం కానుంది.

ప్రస్తుతం డిడి స్పోర్ట్స్ ఛానెల్ నెంబర్ 079 డిడి ఫ్రీడిష్‌పై అందుబాటులో ఉంది. త్వరలోనే అది ఇతర వేదికలపై కూడా అందుబాటులో ఉంటుంది.

48వ టొరంటో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో పాల్గొని దేశ సృజనాత్మక నైపుణ్యాన్ని ప్రదర్శించనున్న భారతదేశం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7:ఈ సంవత్సరం మేలో 76వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో విజయవంతంగా పాల్గొన్న తర్వాత, భారతదేశం తన చిత్రాలను సెప్టెంబర్ 7, 2023 నుండి ప్రారంభమయ్యే 48వ టొరంటో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ (టిఐఎఫ్ఎఫ్) తీసుకువెళ్లడానికి సిద్ధమైంది. ఈ సంవత్సరం భారతదేశాన్నిప్రతిభ, కంటెంట్ మరియు వినోద కేంద్రంగా ప్రదర్శించడంపై దృష్టి కేంద్రీకరించబడుతుంది.టిఐఎఫ్ఎఫ్‌కి అధికారిక భారతీయ ప్రతినిధి బృందానికి భారత ప్రభుత్వంలోని సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ (సినిమాలు), మరియు నేషనల్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎఫ్‌డిసి) మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పృథుల్ కుమార్ నాయకత్వం వహిస్తారు. ఎన్ఎఫ్‌డిసి అనేది టిఐఎఫ్ఎఫ్‌లో భారతదేశ భాగస్వామ్యాన్ని నిర్వహించే సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన నోడల్ ఏజెన్సీ.

భారతదేశం తన విస్తృతమైన భాగస్వామ్య ప్రణాళికలో దేశ సృజనాత్మక మరియు సాంకేతిక బలాలను ప్రదర్శించడానికి అనేక సెషన్‌లను నిర్వహిస్తుంది మరియు భారతదేశంతో కలిసి చిత్రాలను నిర్మించడానికి మరియు భారతీయ ప్రదేశాలలో చిత్రీకరించడానికి అంతర్జాతీయ వాటాదారులను ఆహ్వానిస్తుంది. కమ్, ఫిల్మ్ ఇన్ ఇండియా అనే పేరుతో ఒక ప్రత్యేకమైన స్పాట్‌లైట్ సెషన్, భారతదేశ చలనచిత్ర విధానాలను ప్రదర్శించడానికి ప్రయత్నిస్తుంది. దేశంలో చిత్రీకరణ సౌలభ్యాన్ని ప్రోత్సహించడానికి భారతదేశం యొక్క సింగిల్ విండో మెకానిజం అంతర్జాతీయ సోదరులకు తయారు చేయబడుతుంది. భారతదేశం మరియు కెనడా యొక్క సినిమా విజయాల వేడుకగా, దేశాలు ఫీచర్, షార్ట్ ఫిల్మ్‌లు, యానిమేషన్ ప్రాజెక్ట్‌లు, ఓటిటి కంటెంట్ మరియు వెబ్ ప్రాజెక్ట్‌లు వంటి మాధ్యమాలలో చలనచిత్ర నిర్మాణ సామర్థ్యాన్ని అన్వేషించడానికి మరియు ప్రోత్సహించడానికి ప్రయత్నిస్తాయి. కార్యక్రమానికి హాజరవుతున్నవారిలో ఎన్ఎఫ్‌డిసి, అంటారియో క్రియేట్స్, టెలిఫిల్మ్ కెనడా, భారతీయ నిర్మాతలు మరియు కెనడియన్ నిర్మాతల ప్రతినిధులు ఉంటారు.

అహ్మదాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ రూపొందించిన ఇండియా పెవిలియన్ ప్రారంభోత్సవంతో టిఐఎఫ్ఎఫ్‌లో భారతదేశం పాల్గొనడం ప్రారంభమవుతుంది. స్పాట్‌లైట్ సెషన్‌తో పాటు, కథకుల భూమిగా భారతదేశంపై ఒక సెషన్ మరియు అంతర్జాతీయ ప్రముఖులతో అనేక సమావేశాలు ప్లాన్ చేయబడ్డాయి.

ఈ సంవత్సరం టిఐఎఫ్ఎఫ్‌లో అధికారిక ఎంపికలో ఆరు భారతీయ సినిమాలు షార్ట్‌లిస్ట్ చేయబడ్డాయి. అవి తార్సేమ్ సింగ్ దండ్వార్ దర్శకత్వం వహించిన డియర్ జస్సీ, నిఖిల్ నగేష్ భట్ దర్శకత్వం వహించిన కిల్, కరణ్ బూలానీ దర్శకత్వం వహించిన థ్యాంక్యూ ఫర్ కమింగ్, కిరణ్‌రావ్ దర్శకత్వం వహించిన లాస్ట్ లేడీస్, జయంత్ దిగంబర్ సోమల్కర్ దర్శకత్వం వహించిన స్టల్/ ఎ మ్యాచ్, ఆనంద్ పట్వర్ధన్ దర్శకత్వం వహించిన వసుధైవ కుటుంబం / ది వరల్డ్ ఈజ్ ఫ్యామిలీ ఉన్నాయి. అలాగే సుసి గణేశన్ దర్శకత్వం వహించిన దిల్ హై గ్రే చిత్రం మార్కెట్ విభాగంలో ప్రదర్శించబడుతుంది.

ఆగస్టు 2023లో 1.15 మిలియన్ యుఎస్ డాలర్ల సిండికేటెడ్ టర్మ్ లోన్లను సేకరించిన ఆర్ ఇసి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7:విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మహారత్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయి ఆర్ ఇసి లిమిటెడ్ ఆగస్టు 2023న విజయవంతంగా 1.15 బిలియన్ యుఎస్‌డిని సేకరించింది. ఈ నిధులు 5 సంవత్సరాల కాలపరిమితితో ముడిపడి ఉండడమే కాక సెక్యూర్డ్ ఓవర్‌నైట్ ఫైనాన్సింగ్ రేట్ (ఎస్ఒఎఫ్ ఆర్) ప్రమాణాలకు ముడిపడ్డాయి. ఇది యుఎస్‌డి లో తీసుకున్న రుణాల బెంచ్‌మార్క్ రేటు ఇది. ఈ కేంద్రం నుంచి వచ్చే ఆదాయాన్నిరిజర్వ్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన ఇసిబి మార్గదర్శకాల కింద అనుమతించిన విద్యుత్, మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్స్ రంగ ప్రాజెక్టులకు నిధులు సమకూర్చేందుకు వినియోగిస్తారు. ఆర్ ఇసి మార్కెట్ బారోయింగ్ ప్రోగ్రామ్ కింద 2023-24 సంవత్సరానికి రూ. 1.20 లక్షల కోట్లను సేకరించాలన్న లక్ష్యంతో ఈ నిధులను సేకరించారు.

ఈ మొత్తాన్ని రెండు దశలలో మ్యాండేటెడ్ లీడ్ అరేంజర్స్ అండ్ బుక్ రన్నర్స్ (ఎంఎల్ఎబిలు)గా ఉన్న ఆరు బ్యాంకులతో కూడిన ఒక కన్సోర్షియం నుంచి సేకరించారు.

మొదటి విడత సేకరించిన 505 మిలియన్ డాలర్లను బ్యాంక్ ఆఫ్ బరోడా, గుజరాత్ ఇంటర్నేషనల్ ఫిన్‌టెక్ - సిటీ (గిఫ్ట్ సిటీ), ఐఎఫ్ఎస్‌సి బ్యాంకింగ్ యూనిట్ (ఐబియు), యాక్సిస్ బ్యాంక్, గిఫ్ట్ సిటీ ఐబియు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లండన్ శాఖ నుంచి 3 ఆగస్టు 2023న సేకరించారు. ఇక రెండవ విడతగా సేకరించిన 645 మిలియన్ డాలర్లను 31 ఆగస్టు 2023న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లండన్ శాఖ, బ్యాంక్ ఆఫ్ ఇండియా, గిఫ్ట్ సిటీ ఐబియు, బ్యాంక్ ఆఫ్ ఇండియా లండన్ శాఖ, హెచ్ఎస్‌బిసి, గిఫ్ట్ సిటీ ఐబియు నుంచి సేకరించారు.

రెండు విడతలూ కలిపి మొత్తం 550 మిలియన్ డాలర్లను గిఫ్ట్ సిటీ ఐఎఫ్ఎస్‌సి బ్యాంకింగ్ యూనిట్స్ (ఐబియులు) హామీని పొందింది. ఒక్క నెలలో ఆర్ ఇసికి గిఫ్ట్ సిటీ ఐబియుల నుంచి వచ్చిన అత్యధిక హామీ ఇదే. ఇది డిసెంబర్ 2021లో 345 మిలియన్ డాలర్ల భారీ హామీని ఇది అధిగమించింది. యుఎస్‌డి టర్మ్‌లోన్లను విజయవంతంగా పూర్తి చేయడంపై వ్యాఖ్యానిస్తూ, ఆర్ ఇసి తన రుణాల ఖర్చును తగ్గించడానికి రుణాల మూలాలలను విస్తరింపచేయడానికి వివిధ వినూత్న ఎంపికల కోసం చురుకుగా అన్వేషిస్తోందని ఆర్ ఇసి లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వివేక్ కుమార్ దేవాంగన్ అన్నారు. ఈ రెండు లావాదేవీలను ఒకే నెలలో విజయవంతంగా ముగించడం అన్నది ఆర్ ఇసి లిమిటెడ్ బలమైన ఆర్థిక స్థితికి నిదర్శనమే కాక, అంతర్జాతీయ రుణదాతలకు ఆకర్షణీయ గమ్యంగా కొనసాగడాన్ని పట్టి చూపుతుందన్నారు.ఒక నెలలో అతిపెద్ద నిధుల సమీకరణకు కారణమైన గిఫ్ట్ సిటీ ఐబియుల నుంచి సహా ఈ రుణాల పట్ల బ్యాంకుల అపూర్వ స్పందనతో తాము సంతోషంగా ఉన్నామన్నారు. ఇది ప్రస్తుత సంవత్సరంలో అంతర్జాతీయ మార్కెట్ల నుంచి అతిపెద్ద పిఎస్‌యు రుణ గ్రహీతగా ఆర్ఇసి స్థానాన్ని బలపరుస్తుందని ఆయన తెలిపారు.

గ్రామ సభల ద్వారా దళిత బంధు లబ్ధిదారులను ఎంపిక చేయాలి

-దళిత బంధు నిరంతర ప్రక్రియ

-విడతల వారీగా దళితులందరికీ ఆర్థిక సాయం అందుతుంది

మెదక్, సెప్టెంబర్ 7:(నేటినిజం ప్రతినిధి):దళిత బంధు లబ్ధిదారులను ఆయా గ్రామాలలోని దళిత వాడలలో గ్రామ సభలు ఏర్పాటు చేసి పెద్ద మనుషుల సమక్షంలో ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు

బుధవారం నారాయణఖేడ్ నియోజకవర్గం, శంకరంపేట్ (ం), నర్సాపూర్ నియోజక వర్గాలలోని వెల్దుర్తి , మాసాయిపేట్ కి సంబంనందించిన ఎంపీడీవోలు తో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నర్సాపూర్ నియోజక వర్గాలలో రెండు మండలాలు పూర్తి చేసి , మిగతా మండలాలు ఎంపిక చేయడానికి సిద్ధంగా వుండాలని అధికారులను ఆదేశించారు . ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు ప్రజాప్రతినిధులు , పెద్ద మనుషులతో గ్రామసభలను ఏర్పాటు చేసి లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు.

గ్రామాలలో కడు పేదరికం లో ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వ్యాపారం చేసుకునే అవకాశం ఉన్న ఒంటరి మహిళలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పోటీ తత్వంతో వ్యాపారంలో తను ఉపాధి పొందుతూ నలుగురికి ఉపాధి కల్పించే అవకాశం ఉన్నవారికి దళిత బంధు పథకంలో ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. ఎంపిక ప్రక్రియ పూర్తయిన వారి ధ్రువపత్రాలను , ఆన్ లైన్ చేసి వారి తో ప్రత్యేక బ్యాంక్ ఖాతా తెరిపించాలని తెలిపారు .

లలబ్ధిదారుల ఎంపికలు 17 సంవత్సరాల వయసు కంటే తక్కువ ఉన్న వ్యక్తులను 60 సంవత్సరాలకు పైబడిన వ్యక్తులను ఎంపిక చేయరాదన్నారు. దళిత బంధు నిరంతర ప్రక్రియ అనీ విడుదలవారీగా అర్హులందరికీ దళిత బంధువులు పథకం ద్వారా ఆర్థిక సాయం అందుతుందన్నారు ప్రతి నాలుగు కుటుంబాలకు ఒకరిని చొప్పున డ్రాప్ పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక లో పారదర్శకంగా వ్యవహరించాలని జనాభా ప్రాతిపదికన, ఇండ్లవారీగా పేద ప్రజలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అవకతవకలకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా అధికారులు వ్యవహరించాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఎంపిక జరగాలి. ఎంపిక చేసిన లబ్ధిదారులకు దళిత బంధు బ్యాంక్ అకౌంట్లు తెరవాలి, అన్ని ధృవపత్రాలతో ఆన్లైన్లో అప్లై చేయాలని సూచించారు. ఈక్రయక్రమంలో అదనపు కలెక్టర్ రమేష్ , ఆఈూ రవిప్రసాద్ ,ఇఆూ కార్పోరేషన్ విజయలక్ష్మి , వివిధ మండలాల ఎంపీడీవో లు ,ఎఖూ లు తదితరులు పాల్గొన్నారు .

అంతర్రాష్ట్ర సరిహద్దు పోలీసులు సమన్వయంతో పని చేయాలి : ఎస్పీ అపూర్వ రావు

నల్గొండ, సెప్టెంబర్ 7:రాష్ట్రంలో రాబోయే శాసనసభ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పీ కె.అపూర్వ రావు అంతర్రాష్ట్ర సరిహద్దు పోలీసు అధికారులతో వాడపల్లి ఇండియన్ సిమెంట్ ఫ్యాక్టరీ కాన్ఫరెన్స్ హాల్‌లో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా ఎస్పీ యస్.రాజేంద్ర ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ లోని పలనాడు జిల్లా ఎస్పీ వై.రవి శంకర్ రెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి, కోదాడ డీఎస్పి ప్రకాష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సత్తనపల్లి డీఎస్పీ ఆదినారా యణ, గురజాల డీఎస్పీ పల్లపురాజు, సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలతో సమావేశం నిర్వహించారు.ఎన్నికల నియమావళి పరిరక్షణే ధ్యేయంగా బార్డర్ పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ అపూర్వ రావు తెలిపారు. అంతరాష్ట్ర, అంతర్ జిల్లా పోలీస్ ప్రవేశ, నిష్క్రమణ మార్గాలలో 24/7 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు చేపట్టేలా చర్యలు తీసుకోవాల న్నారు.సరిహద్దు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎలక్షన్ల ముందు ఆ సమయంలో మద్యం, నగదు సరఫరా నియంత్రణ కోసం చేపట్టాల్సిన చర్యల గురించి, గంజా యి, ఇతర మాదకద్రవ్యాల రవాణా నియంత్రణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, పాత దొంగలు, నేరస్తుల సంచారం కట్టడి, ఇంటలిజెన్స్ సమాచా రం పంచుకోవడం తదితర అంశాలపై చర్చించారు.

ఎగ్జిమ్ బ్యాంక్ నుంచి 100 మిలియన్ డాలర్ల విదేశీ కరెన్సీ టర్మ్ లోన్ తీసుకుంటున్న ఆర్ఈసీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7:మహారత్న హోదాతో, విద్యుత్ మంత్రిత్వ శాఖ పరిధిలో పని చేసే కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఆర్ఈసీ లిమిటెడ్, ఎగుమతి-దిగుమతి బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎగ్జిమ్ బ్యాంక్) నుంచి 100 మిలియన్ డాలర్ల విదేశీ కరెన్సీ టర్మ్ లోన్ తీసుకుంటోంది, అందుకు సంబంధించిన ఒప్పందంపై సంతకం చేసింది. తాను తీసుకునే అప్పును తిరిగి రుణాలుగా ఇస్తుంది. దేశంలోని విద్యుత్, మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్స్ రంగాల్లోని సంస్థలకు మూలధన పరికరాలను దిగుమతి చేసుకునే అవసరాల కోసం ఆ నిధులను అప్పుగా ఇస్తుంది. 2023-24 సంవత్సరానికి, 1.20 లక్షల కోట్ల రూపాయలను సమీకరించాలన్న ఆర్ఈసీ 'మార్కెట్ బారోయింగ్ ప్రోగ్రామ్' కింద ఈ రుణం తీసుకుంటోంది.

ఎగ్జిమ్ బ్యాంక్ ఆర్ఈసీకి ఇచ్చిన మొదటి టర్మ్ లోన్ ఇది. ఈ రుణం కాల పరిమితి 5 సంవత్సరాలు. అమెరికన్ డాలర్ల రూపంలో తీసుకునే రుణాల కొలమాన రేటు అయిన సార్ (సెక్యూర్డ్ ఓవర్‌నైట్ ఫైనాన్సింగ్ రేట్) అనుగుణంగా రుణ రేటు ఉంటుంది."దేశంలోని విద్యుత్, మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్స్ రంగాల రుణ అవసరాలు తీర్చేందుకు 100 మిలియన్ డాలర్ల రుణం తీసుకునే కార్యక్రమంలో ఎగ్జిమ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉంది" అని ఆర్ఈసీ లిమిటెడ్ చైర్మన్ డ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వివేక్ కుమార్ దేవాంగన్ చెప్పారు.ఆర్ఈసీ లిమిటెడ్ అనేది బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ. భారత దేశంలో విద్యుత్ మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి కోసం రుణాలు ఇవ్వడం దీని లక్ష్యం. 1969లో ప్రారంభమైన ఆర్ఈసీ లిమిటెడ్, ఇప్పటికి యాభై సంవత్సరాల కార్యకలాపాలను పూర్తి చేసింది. రాష్ట్ర విద్యుత్ బోర్డులు, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర డ రాష్ట్ర విద్యుత్ వినియోగ సంస్థలు, స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థలు, గ్రామీణ విద్యుత్ సహకార సంఘాలు, ప్రైవేట్ రంగ వినియోగ సంస్థలకు ఆర్థిక సాయం అందిస్తుంది. విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ, పునరుతాదక విద్యుత్ సహా విద్యుత్ రంగ విలువ గొలుసులోని ప్రతి అంచెలోని ప్రాజెక్టులకు ఈ సంస్థ రుణం అందిస్తుంది.

దేశానికి శక్తిని ఇవ్వడానికి ఇఎస్ఎస్ స్కీమును ఆవిష్కరించిన ప్రభుత్వం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7:బేటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ (బిఇఎస్ఎస్) ను అభివృద్ధి పరచడం కోసం ఉద్దేశించిన వాయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (విజిఎఫ్) స్కీము కు గౌరవనీయ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం ఆమోదాన్ని తెలిపింది. ఆమోదాన్ని ఇచ్చిన ఈ పథకం లో భాగం గా, మూలధన వ్యయం లో 40 శాతం వరకు ఆర్థిక సహాయాన్ని వాయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (విజిఎఫ్) రూపం లో బడ్జెటరీ సపోర్టు గా అందజేయాలని ప్రతిపాదించడమైంది. ఈ పథకం ద్వారా 4,000 ఎమ్ డబ్ల్యుహెచ్ లతో కూడిన బిఇఎస్ఎస్ ప్రాజెక్టుల ను 2030-31 కల్లా అభివృద్ధిపరచడం జరుగుతుంది. ప్రభుత్వం చేపట్టిన పర్యావరణ అనుకూల చర్య ల పొడవాటి జాబితా లో ఒక మహత్తర చర్య అని చెప్పదగిన ఈ చర్య, బేటరీ నిలవ వ్యవస్థ ల కు అయ్యే వ్యయాన్ని తగ్గించడం తో పాటుగా వాటి యొక్క లాభదాయకత ను పెంచుతుందన్న ఆశ కూడా ఉంది.

సౌర విద్యుత్తు మరియు పవన విద్యుత్తు ల వంటి నవీకరణ యోగ్య శక్తి వనరుల సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడం కోసం రూపుదిద్దిన ఈ పథకం లక్ష్యమల్లా స్వచ్ఛమైనటువంటి, ఆధారప డదగినటువంటి మరియు తక్కువ ఖర్చు తో కూడిన టువంటి విద్యుత్తు ను పౌరుల కు అందజేయాలన్నదే. 3,760 కోట్ల రూపాయల మేరకు బడ్జెటరీ సపోర్టు సహా 9,400 కోట్ల రూపాయల ఆరంభిక పెట్టుబడి తో తలపెట్టిన బిఇఎస్ఎస్ స్కీమ్ తాలూకు విజిఎఫ్ చాలా కాలం పాటు ఉపయోగం లో ఉండే శక్తి సంబంధి పరిష్కారాల పట్ల ప్రభుత్వం యొక్క వచనబద్ధత ను స్పష్టంచేస్తోంది. విజిఎఫ్ రూపేణా సమర్థన ను ఇవ్వజూపడం ద్వారా, ఈ పథకం ఒక్కో కిలో వాట్-అవర్ (కెడబ్ల్యుహెచ్) కు 5.50-6.60 రూపాయల శ్రేణి లో లెవెలైజ్ డ్ కాస్ట్ ఆఫ్ స్టోరేజ్ (ఎల్ సిఒఎస్) ను సాధించాలి అని లక్ష్యం గా పెట్టుకొంది. దేశవ్యాప్తం గా విద్యుత్తు కు గిరాకీ బాగా ఎక్కువ గా ఉండే సందర్భాల లో నిలవ చేసిన నవీకరణ యోగ్య శక్తి అనేది ఒక ఆచరణీయమైన ఐచ్ఛికం గా తన వంతు పాత్ర ను పోషిస్తుంది. బిఇఎస్ఎస్ ప్రాజెక్టుల అమలు లో వేరు వేరు దశల కు ముడి పెట్టి విజిఎఫ్ ను అయిదు విడతల లో అందించడం జరుగుతుంది.

ఈ పథకం తాలూకు లాభాలు వినియోగదారుల కు అందేటట్లుగా చూడడాని కి బిఇఎస్ఎస్ ప్రాజెక్టు సామర్థ్యం లో కనీసం గా 85 శాతం సామర్థ్యాన్ని డిస్ట్రిబ్యూషన్ కంపెనీస్ (డిస్కమ్స్) కు అందించడం జరుగుతుంది. ఇది నవీకరణ యోగ్య శక్తి ని విద్యుత్తు గ్రిడ్ లో జతపరచే అవకాశాల ను వృద్ధి చెందింపచేయడం ఒక్కటే కాకుండా ప్రసారం సంబంధి నెట్ వర్క్ ల వినియోగం వీలైనంత ఎక్కువ స్థాయి లో ఉండేటట్లు చూసుకొంటూనే వ్యర్థాల ను కనీస స్థాయి కి పరిమితం చేయగలుగుతుంది. ఫలితం గా, ఇది బాగా ఎక్కువ ఖర్చు తో కూడినటువంటి మౌలిక సదుపాయాల సంబంధి ఉన్నతీకరణ ఆవశ్యకత ను తగ్గించివేస్తుంది.

విజిఎఫ్ గ్రాంటుల కు గాను బిఇఎస్ఎస్ డెవలపర్ ల ఎంపిక ను పారదర్శకమైన స్పర్థాత్మక బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా చేపట్టి, సార్వజనిక రంగ సంస్థల కు మరియు ప్రైవేటు రంగ సంస్థల కు సమానమైన అవకాశాలు లభించేటట్లు జాగ్రత తీసుకోవడం జరుగుతుంది. ఈ వైఖరి ఆరోగ్య ప్రదమైన పోటీ ని వృద్ధి చెందింప చేస్తుంది; దీనితో పాటు గా, బిఇఎస్ఎస్ కై ఒక పటిష్టమైన ఇకోసిస్టమ్ ను ప్రోత్సహిస్తుంది; చెప్పుకోదగిన స్థాయి లో పెట్టుబడుల ను ఆకర్షిస్తుంది, ఇంకా అనుబంధ పరిశ్రమల లో అవకాశాల ను ప్రసాదిస్తుంది.

స్వచ్ఛమైన ఎనర్జీ సొల్యూశన్స్ ను మరియు గ్రీన్ ఎనర్జీ సొల్యూశన్స్ ను ప్రోత్సహించాలని భారతదేశం ప్రభుత్వం కంకణం కట్టుకొంది, మరి ఈ దార్శనికత ను సాకారం చేసే దిశ లో ఒక ముఖ్యమైనటువంటి చర్య గా బిఇఎస్ఎస్ స్కీము ఉంది. నవీకరణ యోగ్య శక్తి బలాన్ని వినియోగించుకోవడం ద్వారాను మరియు బేటరీ నిలవ పద్ధతి ని అనుసరించడం ద్వారాను పౌరులు అందరికీ ఒక ఉజ్వలమైనటువంటి మరియు హరిత ప్రధానమైనటువంటి భవిష్యత్తు ను ఇవ్వాలన్నదే ప్రభుత్వం యొక్క లక్ష్యం గా ఉంది.

19వ ఆసియా క్రీడల కోసం ఐ ఓ ఏ అధికారిక ఉత్సవ దుస్తులు మరియు క్రీడాకారులకు కిట్స్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7:సెప్టెంబరు 23 నుండి అక్టోబర్ 8 వరకు చైనాలోని హాంగ్‌జౌలో జరగనున్న 2022 ఆసియా క్రీడల్లో పాల్గొనే భారత క్రీడాకారుల బృందం కోసం భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) మంగళవారం (సెప్టెంబర్ 5) అధికారిక ఉత్సవ దుస్తులు మరియు క్రీడాకారులకు క్రీడా కిట్‌ను ఆవిష్కరించింది.

ఐ ఓ ఏ వీడ్కోలు వేడుకను నిర్వహించింది, దీనికి కేంద్ర సమాచార డ ప్రసారాలు మరియు యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రి శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్, ఐ ఓ ఏ ప్రెసిడెంట్ మరియు ప్ర

కొత్త అవకాశాలు వారి అంతర్లీన అభిరుచికి అనుగుణంగా జీవనోపాధి అవకాశాలను అందిస్తాయి: కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7:భారతీయ యువత ఇప్పుడు ఆకాంక్షల బందీ గా లేదని, ఎందుకంటే ఇప్పుడు అందుబాటులో ఉన్న అనేక కొత్త అవకాశాలు వారి అంతర్లీన అభిరుచికి అనుగుణంగా జీవనోపాధి అవకాశాలను అందిస్తున్నాయని కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) పి ఎం ఒ, పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్స్, అటామిక్ ఎనర్జీ అండ్ స్పేస్ శాఖల సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

స్టార్టప్ విధానం, జాతీయ విద్యా విధానం (ఎన్ ఇ పి) 2020, అంతరిక్ష రంగం, డ్రోన్ నియంత్రణలు, కొత్త జియోస్పేషియల్ పాలసీ, నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ వంటి ప్రధాని నరేంద్ర మోదీ తీసుకువచ్చిన అద్భుతమైన సంస్కరణల వల్ల ఇది చాలా వరకు సాధ్యమైందని ఆయన ఆన్నారు.

న్యూఢిల్లీలో జరిగిన కె ఎ ఎం పి ప్రతిభా ఉత్సవ్-2023లో డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రసంగిస్తూ, ఇది భారతదేశంలో ఇది శుభ సమయం అని, చంద్రయాన్ -3 విజయవంతంగా ప్రయోగించడం భారతీయ విద్యార్థులలో ప్రపంచ ఆకాంక్షలను రేకెత్తించిందని అన్నారు. చంద్రయాన్ -3 తరువాత సూర్యుడిని అధ్యయనం చేసే మొదటి అంతరిక్ష ఆధారిత భారతీయ మిషన్ ఆదిత్య ఎల్ 1 ప్రయోగం జరిగిందని, ఇంకో రెండు రోజుల్లో భారతదేశం ఢిల్లీలో చారిత్రాత్మక జి 20 శిఖరాగ్ర సమావేశానికి ఆతిథ్యం ఇవ్వనుందని, వీటన్నింటి ఘనత మన దార్శనిక ప్రధాని శ్రీ నరేంద్ర మోదీకి చెందుతుందని ఆయన అన్నారు.

భారతదేశంలో విద్యార్థులు , యువతకు కొత్త కెరీర్ , వ్యవస్థాపక అవకాశాలను తెరిచే వాగ్దానంతో కొత్త జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి -2020) కు తోడు స్టార్టప్ ఎకోసిస్టమ్ ను కూడా ప్రధాని మోదీ తీసుకువచ్చారని డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు.

మల్టిపుల్ ఎంట్రీ/ఎగ్జిట్ ఆప్షన్ ను అందించడం హర్షించదగ్గ విషయమని, ఈ అకడమిక్ ఫ్లెక్సిబిలిటీ విద్యార్థులపై వారి అంతర్గత అభ్యాసం , అంతర్లీన అభిరుచిని బట్టి వివిధ సమయాల్లో విభిన్న కెరీర్ అవకాశాలను పొందడానికి సంబంధించి సానుకూల ప్రభావాన్ని చూపుతుందని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. భవిష్యత్తులో ఉపాధ్యాయులకు కూడా ఈ ఎంట్రీ/ఎగ్జిట్ ఆప్షన్ ను ఎంచుకోవచ్చని, కొన్ని పాశ్చాత్య దేశాలు, అమెరికా తరహాలో వారికి కెరీర్ సౌలభ్యం, అప్ గ్రేడేషన్ అవకాశాలు లభిస్తాయని మంత్రి తెలిపారు.

ఎన్ ఇ పి - 2023 లక్ష్యాల్లో ఒకటి విద్య నుంచి డిగ్రీని తొలగించడం అని చెప్పిన డాక్టర్ జితేంద్ర సింగ్, డిగ్రీలను విద్యతో అనుసంధానం చేయడం వల్ల మన విద్యావ్యవస్థతో పాటు సమాజంపై కూడా తీవ్ర ప్రభావం పడిందని, విద్యావంతులైన నిరుద్యోగుల సంఖ్య పెరగడానికి ఇది కూడా ఒక కారణం అని ఆయన అన్నారు.

తొమ్మిదేళ్ల మోదీ పాలనను ప్రస్తావిస్తూ, దేశ యువతకు సాధారణ ప్రభుత్వ రంగ ఉద్యోగాలతో పాటు, ప్రభుత్వ రంగం వెలుపల స్టార్టప్ లు, ముద్రా స్కీమ్, పిఎం స్వనిధి వంటి లక్షలాది ఉపాధి అవకాశాలను సృష్టించారని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలియ చేశారు.

2020 జూన్ లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అంతరిక్ష రంగాన్ని తెరిచిన తరువాత, స్పేస్ స్టార్టప్ ల సంఖ్య కేవలం 04 నుండి 150 స్టార్టప్ లకు పెరిగిందని, వాటిలో ఎక్కువ భాగం సైన్స్ విద్యార్థులు, పరిశోధకులు పారిశ్రామికవేత్తల నాయకత్వం లో ఉన్నాయని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

2014కు ముందు కేవలం 350 స్టార్టప్ లు మాత్రమే ఉండేవని, కానీ ప్రధాని మోదీ తన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ఎర్రకోటపై నుంచి పిలుపునిచ్చి 2016లో ప్రత్యేక స్టార్టప్ స్కీమ్ ను ప్రారంభించిన తర్వాత ఇప్పుడు 1.25 లక్షలకు పైగా స్టార్టప్ లు, 110కి పైగా యూనికార్న్ లతో గణనీయమైన పెరుగుదల నమోదైందని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. అదేవిధంగా బయోటెక్ రంగంలో 2014లో 50కి పైగా స్టార్టప్ లు ఉండగా, ఇప్పుడు 6,000 బయోటెక్ స్టార్టప్ లు ఉన్నాయని తెలిపారు.

డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ సందర్భంగా యువ సాధకులను సన్మానించారు. యువత లో ప్రతిభను రాబట్టడం లో తనకు ఎల్లప్పుడూ విశ్వాసం ఉందని, ఆశించిన ఫలితాలను పొందడానికి ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులపై దృష్టి పెట్టాలని కెఎంపికి సూచించారు. ఆప్టిట్యూడ్ నుంచి మ్యాథమెటిక్స్, మెకానికల్ ఇంజినీరింగ్ వరకు ఎనిమిది ప్రాథమిక అంశాలతో మరింత శాస్త్రీయ పద్ధతిలో కోర్సును రూపొందించిన నిర్వాహకులను అభినందించారు. విద్యార్థులకు సరైన మెంటర్ షిప్ అవసరాన్ని కూడా ఆయన నొక్కి చెప్పారు.

సిఎస్ఐఆర్-ఎన్ఐఎస్ సిపిఆర్ డైరెక్టర్ డాక్టర్ రంజనా అగర్వాల్ స్వాగతం చెబుతూ, "వన్ వీక్ వన్ ల్యాబ్" ప్రచారం ఒక ప్రత్యేకమైన వేదిక, ఇది ప్రతి సిఎస్ఐఆర్ ప్రయోగశాల తన వారసత్వం, సాంకేతిక పురోగతి , విజయ గాథలను మన సమాజంలోని వివిధ భాగస్వాములకు ఆవిష్కరించడానికి వీలు కల్పిస్తుంది" అన్నారు. వారం రోజుల ల్యాబ్ క్యాంపెయిన్ అనేది సైన్స్ టెక్నాలజీ మంత్రి మానస పుత్రిక అని ఆమె అన్నారు. "ఆయన మద్దతు, దార్శనికత ఈ ప్రచారాన్ని సాకారం చేయడంలో కీలక పాత్ర పోషించాయి" అని చెప్పారు.

సిఎస్ఐఆర్-ఎన్ఐఎస్ సిపిఆర్ వన్ వీక్ వన్ ల్యాబ్ కార్యక్రమం 2023 సెప్టెంబర్ 11 నుండి 16 వరకు నడుస్తుంది, ఈ సమయంలో సిఎస్ఐఆర్-ఎన్ఐఎస్ సిపిఆర్ తన విభాగాలను సందర్శించడానికి, తన విద్యా , పరిశోధన కార్యక్రమాలను తెలుసుకోవడానికి ప్రజలకు అవకాశం కల్పిస్తుంది. సైన్స్ కమ్యూనికేషన్, ఎస్ అండ్ టీ ఆధారిత పాలసీ రీసెర్చ్ కు సంబంధించిన వివిధ అంశాలపై ప్రముఖుల ఉపన్యాసాలు, ప్రదర్శనలు, వర్క్ షాప్ లు, తోలుబొమ్మలాట ప్రదర్శనలు, క్విజ్ లు, పోటీలు, ఎగ్జిబిషన్లు కూడా ఈ కార్యక్రమంలో ఉంటాయి. దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న 37 సి ఎస్ఐఆర్ ప్రయోగశాలల్లో ప్రతి ఒక్కటి తమ కృషిని, విజయాలను ప్రదర్శించడానికి ఇది అనుమతిస్తుంది.

వృద్ధుల సంక్షేమానికి అనేక చట్టాలు అవగాహన కల్పిస్తాం..

హైదరాబాద్, సెప్టెంబర్ 7:వృద్ధుల సంక్షేమానికి అనేక చట్టాలు ఉన్నాయని, వాటిపై వృద్ధులకు అవగాహన కల్పించి, తగిన న్యాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో సీనియర్ సిటిజన్స్ కమిటీ సభ్యులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వృద్ధాప్యంలో తల్లిదండ్రుల బాధ్యత పిల్లలపై ఉందన్నారు. ఏదైనా సమస్యలు వస్తే టోల్ ఫ్రీ నంబర్ 14567ను సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. మొబైల్ మెడికల్ యూనిట్‌ను ఇండియా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని తెలిపారు. అయితే పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. జిల్లాలో రిజిస్టర్ కాని వృద్ధాశ్రమాలను తక్షణమే రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. పిల్లలు వారి తల్లిదండ్రులు చూడకపోతే మెయింటెనెన్స్, ట్రిబ్యునల్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వారికి జిల్లా రెవెన్యూ అధికారి రూ. 10 వేల మెయింటెనెన్స్ ఇచ్చే విధంగా ఆదేశాలు జారీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సిటిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేందర్, సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వనపర్తి పట్టణంలో కాంగ్రెస్ భారీ ర్యాలీ

వనపర్తి, సెప్టెంబర్ 7: కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రం లోని పట్టణ పుర వీధుల్లో కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి చిన్నారెడ్డి, నియో జకవర్గ నాయకులు ఎంపీపీ మెగా రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు చిన్నారెడ్డి, మెగా రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రకు శ్రీకారం చుట్టి సెప్టెంబర్ 7న ఏడాది పూర్తి అవుతోందని.. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ గాంధీ 4 వేల కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేస్తూ జనంతో మమేకమయ్యారన్నారు. జోడో యాత్ర తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ భారత్ జోడో యాత్ర 2పై అప్ డేట్ ఇచ్చిం దన్నారు. త్వరలోనే రెండో దఫా యాత్రను రాహుల్ గాంధీ చేపట్టనున్నారని తెలిపారు.

పరాయి పాలన ఒక శాపం..! స్వపరిపాలన ఒక వరం..! : మంత్రి నిరంజన్ రెడ్డి

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 7: పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రారంభంతో పాలమూరు జిల్లా ప్రజల చిరకాల వాంఛ నెరవేరబోతుందని, ఈ ప్రాంతమంతా సస్యశ్యామలం కాబోతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. పరాయి పాలన పాలమూరు ప్రజలకు ఒక శాపంగా మారితే.. స్వపరిపాలన ఇక్కడి ప్రజలకు ఒక వరంగా మారిందని ఆయన ట్వీట్ చేశారు. ఈ ప్రాంత నేతల బానిస మనస్తత్వం, వెన్నెముక లేని తనం పాలమూరు ప్రజలకు శాపంగా నిలిచిందన్నారు.ప్రపంచంలోనే అతి ఎద్ద ఎత్తిపో తల పథకం పాలమూరు -రంగారెడ్డి అని మంత్రి పేర్కొన్నారు. పాలమూరు ప్రాజెక్టు ముందుకు సాగకుండా ప్రతిపక్షాలు అనేక అవరోధాలు కల్పించారు. ప్రతిపక్షాలు ఇబ్బందులు సృష్టించినప్పటికీ, ముఖ్యమంత్రి కేసీఆర్ సరైన వ్యూహంతో రాజ్యాంగ బద్ధంగా అనుమతులు సాధించారు. రూ. 25 వేల కోట్లతో ప్రాజెక్టు పూర్తి చేసుకుంటున్నామని చెప్పారు. ఉమ్మడి పాలమూరు, రంగారెడ్డి జిల్లాల్లో 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు అందనుంది. పాలమూరు ? రంగారెడ్డి ప్రాజెక్టు వెట్‌రన్ ఈ నెల 16న సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నారు. 70 ఏండ్ల గోసకు 10 ఏండ్ల పాలనతో పరిష్కారం లభించిందని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.

కేరళ మోడల్ స్కూల్లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 7:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని ఉప్పగడ్డ ద సాయినగర్ వీధిలోని కేరళ స్కూల్స్ లో శ్రీ కృష్ణాజన్మాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని కరాస్పాండెట్ సతీ మనోజ్ కుమార్ మాట్లాడుతూ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు, అధ్యాపక బృందానికి తదితరులకు శ్రీ కృష్ణాష్టమి పర్వదిన విశిష్టత ను తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు విద్యార్థిని విద్యార్థులు శ్రీ కృష , గోపిక వేషధారణ లో చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి అనంతరం విద్యార్థుల చే ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం , విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

మర్రి గడ్డలో పోషకార వారోత్సవాలు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 7:(నేటినిజం ప్రతినిధి): చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో గురువారం పోషకార వారోత్సవాలను నిర్వహించారు, ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో పోషకార స్టాల్స్ ను ఏర్పాటు చేశారు, స్థానిక ఎంపిటిసి దారం కావ్య శ్రీ పోషకాహార ప్రాముఖ్యతను గర్భవతులకు, బాలింతలకు వివరించారు. అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు, అలాగే అంగన్వాడీ కేంద్రంలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు,

ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు విజయ ఆరోగ్య సిబ్బంది గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

శ్రీచైతన్య స్కూల్ లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 7:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ లో శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని కన్నుల విందుగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారుల యొక్క గోపిక, కృష్ణుల వేషధారణలు అలాగే వారు చేసిన సాంప్రదాయ నృత్యాలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రిన్సిపాల్ సుదేష్ కుమారి మాట్లాడుతూ కృష్ణాష్టమి వేడుకలను విద్యార్థిని విద్యార్థుల వేషధారణలు, నృత్యాలతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీ విద్య డి జి ఎం లక్ష్మణ్ రావు రీజినల్ ఇంచార్జి రాజు , అకాడమిక్ కో- ఆర్డినేటర్ పల్లె ప్రవీణ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ పర్లపెల్లి శేఖర్ సి - బ్యాచ్ ఇంచార్జి తాళ్లపెల్లి అంజయ్య గారు, ఏఓ ఆకునూరి సుధీర్, పీ ఈ టి లింగాల సుధాకర్ పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి తెలంగాణ సర్కారు పెద్ద పీట : ఎమ్మెల్యే గోపీనాథ్

హైదరాబాద్, సెప్టెంబర్ 7: మహిళా సంక్షేమానికి పాటు పడుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. మహిళల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ సర్కారు పెద్ద పీట వేస్తుందని పేర్కొన్నారు. బోరబండ డివిజన్‌కు చెందిన 19 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల ను బుధవారం పంపిణీ చేశారు.

ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా కల్యాణలక్ష్మి , షాదీ ముబారక్, కేసీఆర్ కిట్స్ వంటి పథకాలను ముందుకు తీసుకెళ్తున్న ఘనత కేసీఆర్‌దేనని వెల్లడించారు. పేదింటి ఆడపిల్ల పెళ్లికి రూపాయి అప్పు చేయకుండా ఆదుకుంటూ కేసీఆర్ పెద్దన్న పాత్రను పోషిస్తున్నారన్నారు. మహిళా సాధికారత, ఆర్థిక స్వావలంబన కోసం కృషి చేస్తున్న కేసీఆర్ మహిళా బంధుగా పేరు తెచ్చుకున్నారని పేర్కొన్నారు. అంతే కాకుండా పేద కుటుంబాలకు ఉచితంగా డబుల్ బెడ్ రూం ఇండ్లను అందిస్తున్న కేసీఆర్ ప్రభంజనాన్ని విపక్షాలు అడ్డుకోలేవన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కృష్ణమోహన్, విజయకుమార్, కోఆర్డినేటర్ విజయసింహ, ఇన్‌చార్జి సిరాజ్, రామకృష్ణ, ఖలీల్, వెంకటేష్, దేవమణి, సూర్యకళ, బాబానాయక్, రమేష్, ధర్మ, యూసుఫ్, షరీఫ్, సాయిచరణ్, అబ్బు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి గణేషులు 4 లక్షలు పంపిణీ

హైదరాబాద్, సెప్టెంబర్ 7:గణేశ్ నవరాత్రి ఉత్సవాలకు గ్రేటర్ సమాయత్తం అవుతోంది. అన్ని శాఖల అధికారుల భాగస్వామ్యం, ఉత్సవ సమితుల సమన్వయంతో కన్నుల పండువగా ఉత్సవాలు నిర్వహించేందుకు నగరం సన్నద్ధమవుతున్నది. పర్యావరణ హితమే లక్ష్యంగా హెచ్ ఎండీఏ, జీహెచ్ఎంసీల ఆధ్వర్యంలో 4.10లక్షల మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేయనున్నారు. భక్తులకు సకల వసతులు కల్పిస్తూనే, అత్యవసర సేవల్లో భాగంగా వైద్య శిబిరాలు, అగ్నిమాపక యంత్రాలను ఏర్పాటు చేస్తున్నారు. గణేశ్ నిమజ్జనం, శోభాయాత్ర ప్రశాంతంగా జరిగేలా చెరువులు, రహదారుల వద్ద ఏర్పాట్లు చేస్తున్నారు. అడుగడుగునా పటిష్టమైన పోలీసు బందోబస్తునూ ఏర్పాటు చేస్తున్నారు. అలాగే నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు 10,500 మంది పారిశుద్ధ్య కార్మికులను మూడు షిఫ్టులలో అందుబాటులో ఉంచారు. వీటితో పాటు తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల కోసం ఆయా శాఖల అధికారులతో బుధవారం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కమిషనర్ రోనాల్డ్ రోస్ ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

హెచ్ఎండీఏ పరిధిలో లక్ష , జీహెచ్ఎంసీలో 3 లక్షల మట్టి గణపతి ప్రతిమలను కార్పొరేటర్ల ద్వారా పంపిణీ చేయనున్నట్లు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. వినాయక చవితిని పురస్కరించుకొని గ్రేటర్ హైదరాబాద్‌లో ఏర్పాట్లపై బుధవారం డిప్యూటీ మేయర్ శ్రీలతాశోభన్‌రెడ్డి, కమిషనర్ రోనాల్డ్ రోస్‌తో కలిసి అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. మేయర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా నగరంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు సూచించిన అన్ని అంశాలను పరిగణనలోనికి తీసుకొని అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. హెచ్ఎండీఏ ద్వారా స్టాటిస్టిక్స్ మొబైల్ క్రేన్లు గత ఏడాది కంటే అవసరమైన క్రేన్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రోడ్లపై బారికేడ్లు, శానిటేషన్, పబ్లిక్ టాయిలెట్స్, మొబైల్ ట్రీ కటింగ్, ఆరోగ్య శిబిరాలు, బోట్లు, స్విమ్మర్లు, నిరంతర విద్యుత్తు సరఫరా, వీధి లైట్లు, పాట్‌హోల్స్, రోడ్డు మరమ్మతులు, అగ్నిమాపక యంత్రాలు, తాగునీటి సరఫరా, తదితర ఏర్పాట్లు చేయనున్నట్లు మేయర్ తెలిపారు.

డిప్యూటీ మేయర్ శ్రీలతా శోభన్‌రెడ్డి మాట్లాడుతూ? జీహెచ్ఎంసీ వివిధ శాఖల సమన్వయంతో వ్యవహరించి, భక్తులకు పలు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఊరేగింపు సందర్భంగా స్వచ్ఛంద సంస్థలు ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వినాయక చవితిని నగరవాసులు ఘనంగా జరుపుకునేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయా శాఖలు చేపట్టాల్సిన పనులు, చర్యలపై సమగ్రంగా చర్చించి, పలు సూచనలు చేశారు.

తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ- సీపీఐ నేత శ్రీనివాసరావు

వరంగల్, సెప్టెంబర్ 7:తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను బీజేపీ వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. వరంగల్ నగరం శివనగర్ లోని సిపిఐ కార్యాలయం తమ్మెర భవన్ లో సిపిఐ వరంగల్ మండల సమితి సమావేశం దామెర క్రిష్ణ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల విముక్తి పోరాటం లో బీజేపీ పాల్గొనలేదని, తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న యోధులను కూడా బీజేపీ గుర్తించలేదన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడింది కమ్యూనిస్టులు మాత్రమేనన్నారు. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలను ఈనెల 11 నుండి ఉమ్మడి జిల్లాలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా జనగామ జిల్లాలో ఈనెల 11న ఉదయం 11 గంటలకు నల్ల నరసింహులు విగ్రహం వద్ద జాతా ప్రారంభం కానుందని, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి దీనిని ప్రారంభించనున్నారని తెలిపారు. అదే రోజు మధ్యాహ్నం 12 గంటలకు కామారెడ్డి గూడాం షేక్ బందగి సూపర్ వద్ద, మధ్యాహ్నం 2 గంటలకు ధర్మపురం, సాయంత్రం 3.30 గంటలకు పాలకుర్తి, సాయంత్రం 5 గంటలకు తొర్రూర్ మండలం అమ్మాపురంకు చేరుకుంటుందన్నారు.

12 సెప్టెంబర్ ఉదయం 11గంటలకు నేల్లికుదురు, 12: 30 గంటలకు మహబూబాబాద్, సాయంత్రం 3. 30 గంటలకు నెక్కొండ, సాయంత్రం 4.30 గంటలకు నర్సంపేటకు చేరుకుంటుందన్నారు.

13 సెప్టెంబర్ 12.30 గంటలకు వరంగల్, 14 సెప్టెంబర్ ఉదయం 11గంటలకు భూపాలపల్లి, సాయంత్రం 3.30 గంటలకు పరకాలకు చేరుకుంటుందని, సెప్టెంబర్ 15న 12. 30 గంటలకు హనుమకొండలో ముగుస్తుందన్నారు. ఈ సాయుధ పోరాట వార్షికోత్సవాలను జిల్లాలో జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాష్ మియా, నాయకులు గన్నారపు రమేష్, దండు లక్ష్మణ్, గుండె బద్రి, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.